
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 121
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
శనివారం, 18-11-2023




## జయభేరి అక్షర తూటా



తెలంగాణలో మొత్తం సీసీ రోడ్ల అయినయట...
తలసరి విద్యుత్ వినియోగంలో
మనమే నెంబర్వన్ గా ఉన్నామట..
ఉద్యమ తొలి సభలో ముఖ్యమంత్రి
ఊ.. వా...చ
గాడిది గుర్రం ఒకటి కాదు కదా...


ఆర్థిక క్రమశిక్షణ చాలా బాగా ఉందట..
ఇది మనం అనుకున్న మాట కాదు మన సీఎం కేసీఆర్ అన్న
మాట... విజ్ఞులైన ఓటర్లు... జర ఆలోచించి

ఐదు సంవత్సరాల కోసం వేసే ఓటు
ఒక వజ్రాయుధం.. రాయేదో రత్నమేదో...

ఇగ నైనా ఓటు వేయండి...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



అధికారం కోసం భారీగా పోటా పోటీ ఫ్రీ ఫ్రీలు
2 లో

# గ్యారెంటీలు గట్టెక్కిస్తాయా..!

**హైదరాబాద్, నవంబర్ 17, (న్యూస్ పల్స్) :**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన పూర్తి మేనిఫెస్టోను శుక్రవారం విడుదల చేసింది. ముందుగా ప్రకటించిన 6 గ్యారెంటీలు సహా మొత్తం 36 అంశాలను ఇందులో పొందుపర్చారు. ప్రధానంగా విద్య, వైద్యం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, వ్యవసాయం, విద్యుత్, రిజర్వేషన్లు, పెన్షన్లు, ఇళ్ల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి సంబంధించిన హామీలను మేనిఫెస్టోలో చేర్చారు. పేదల కష్టాలను అర్థం చేసుకున్నామని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించినట్లు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలిపారు. అటు, అధికార బీఆర్ఎస్ సైతం అన్ని వర్గాలను ఆకర్షించేలా మేనిఫెస్టోలో హామీలను పొందుపరిచింది. గత పదేళ్లుగా అందిస్తోన్న హామీలు అమలు చేయడం సహా ప్రభుత్వ ఆదాయాన్ని పేదలకు పంచడమే తమ లక్ష్యమని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. కొత్త పథకాలతో ప్రజలను ఆకట్టుకునేలా మేనిఫెస్టోలో హామీలు చేర్చారు.

# చెదురు మదరు సంఘటనలుమినహా ప్రశాంతంగా పోలింగ్



**జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 17 :**
మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది.మధ్యప్రదేశ్లోని రాజ్నగర్ నియోజకవర్గంలో రెండు గ్రూపులు తీవ్రంగా ఘర్షణ పడ్డాయి. ఈ గొడవలో కాంగ్రెస్ అభ్యర్థి సన్నిహితుడు ప్రాణాలు కోల్పోయారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికి ఛత్తీస్గఢ్లో 55% పోలింగ్ నమోదైంది. మధ్యప్రదేశ్లో 60.45% పోలింగ్ జరిగినట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది.ఛత్తీస్గఢ్లోని పటాన్ నియోజకవర్గంలో ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యప్రదేశ్ పోలింగ్లో ఉద్రిక్తతలపై సచిన్ పైలట్ తీవ్రంగా స్పందించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని తేల్చి చెప్పారు. ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరికీ ఓటు వేసే హక్కు ఉంటుందని
మిగతా 4 లో



# అహ్మదాబాద్ కు చేరుకున్న టీమిండియా

**జయభేరి, అహ్మదాబాద్ :**
క్రికేట్ ఫీవర్ పూనకాల్లతో ఊగిపోతున్న క్రికేట్ లవర్ కు అసలైక క్కిక్కించే సమయం ఆసన్నమైంది. మొక్కుఒని దీక్షతో వరల్డ్ కప్ ఫైనల్ కు చేరుకున్న టీమిండియా క్రికేట్ మైదానంలో విశ్వరూపాన్ని ప్రదర్శించేందుకు సిద్దమైన టీమిండియా అహ్మదాబాద్ చేరుకున్నది. టీమిండియా క్రికెటర్లకు అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. విరాట్ కోహ్లి వరల్డ్ కప్ ఫైనల్ లో ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకునేందుకు టీమిండియా సిద్ధమైంది. నవంబర్ 19న ఆదివారం అహ్మదాబాద్లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరుగనుంది. ఈ ఫైనల్ ఫైట్ కోసం శుక్రవారం టీమిండియా ప్లేయర్లు అహ్మదాబాద్ చేరుకున్నారు. వారికి అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.



## బిఎల్ఆర్ ఇంటింటి ప్రచారం
3 లో

# మనల్ని కలవని.. పట్టించుకోని కెసిఆర్ ను మళ్లీ గెలిపిద్దామా?

## సుదర్శన్ రెడ్డికి ఓటు వేయడం అంటే ధర్మానికి ఓటు వేయడం



**జయభేరి, మేడ్చల్ :**
మేడ్చల్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఈటల రాజేందర్, చాడ సురేష్ రెడ్డి. ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. డబ్బులు ఖర్చుపెట్టు.. గెలువు సంపాదించు అన్నట్టు రాజకీయాలు తయారయ్యాయి. మన సమస్యలు తీర్చేవారిని ఎన్నుకోవాలి. సీఎం ఈ రూట్లో వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు ఒక్కరోజు అయినా శామీర్ పేటలో
మిగతా 2 లో



## అలాంటి సీన్ చేయలేదు!
8 లో



# కరెంట్ తీగలు పట్టుకుంటారా

**జయభేరి, అదిలాబాద్, నవంబర్ 17 :**
కేసీఆర్ 24 గంటలు కరెంట్ ఇస్తుంటే లేదు అంటున్నారు.. రేవంత్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు విద్యుత్ వైర్లు పట్టుకోవాలని మంత్రి కేటీఆర్ సూచించారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల ప్రచారంలో భాగంగా.. రేవంత్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు విద్యుత్
మిగతా 4 లో

# కాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ


4 లో

# నేనే సీఎం

## కాంగ్రెస్ లో పెరుగుతున్న వాయిస్ లు



**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 17**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నేతలు తమ అంతర్గత రాజకీయాలకు ముద్దుగా అంతర్గత ప్రజాస్వామ్యం అని పేరు పెట్టుకుంటారు. అంటే ఎవరికి వారు గ్రూపులను మెయిన్ టెయిన్ చేయడమే కాదు చాన్స్ వస్తే తాము పీసీసీ చీఫ్ అని లేదా
మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## గ్యారెంటీలు గట్టెక్కిస్తాయా...

**ప్రధాన హామీలు చూస్తే.. మేనిఫెస్టోలో ప్రధాన హామీలు**

**మహిళల కోసం :** మహాలక్ష్మి' పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రాష్ట్రమంతటా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

'సౌభాగ్య లక్ష్మి' పథకం కింద అర్హులైన పేద మహిళలకు ప్రతి నెలా రూ.3 వేల భృతి. పేద మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, అక్రిడేటెడ్ జర్నలిస్టులకు సైతం రూ. 400కే గ్యాస్ సిలిండర్.

**రైతుల కోసం :** 'రైతు భరోసా' కింద ఏటా రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం, వరి పంటకు అదనంగా రూ.500 బోనస్

రైతు బంధు మొత్తాన్ని రూ.16 వేలకు దశల వారీగా పెంపు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు. గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం కొనసాగింపు సహా, భవిష్యత్తులో మరిన్ని పథకాలను తెస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు.

పింఛన్లు

పింఛను దారులకు నెలకు రూ.4 వేల పింఛను. 'ఆరోగ్య శ్రీ' కింద రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం.

ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు, దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంపు, ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి రూ.15 లక్షలు పెంపు. తెలంగాణ అన్నపూర్ణ పథకం కింద తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం

**ఇళ్ల స్థలాలపై హామీలు :** ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం సహా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం. తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటిస్థలం. 'గృహజ్యోతి' పథకం కింద ఇళ్లల్లో వాడే 200 యూనిట్ల కరెంట్ ఉచితం ఇంటి జాగా లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న హౌసింగ్ పాలసీ కొనసాగింపు. హైదరాబాద్లో మరో లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లు. రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సమాఖ్యలకు (డ్వాక్రా సంఘాలకు) సొంత భవనాలు.

**విద్యార్థుల కోసం :** ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు. విద్యా భరోసా కార్డు కింద విద్యార్థులకు రూ.5 లక్షల పరిమితితో వడ్డీ రహిత ఆర్థిక సాయం. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులు టెన్త్, ఇంటర్, డిగ్రీ పాసైతే ప్రోత్సాహకాలు. 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థిని ఓ ఎలక్ట్రిక్ స్కూటీ.

రెసిడెన్స్ స్కూల్ విధానం కొనసాగించాలని నిర్ణయం. రెసిడెన్స్ కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్గ్రేడ్. అగ్రవర్ణ పేదల కోసం నియోజకవర్గానికి ఒకటి చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 119 రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు.ఇవే కాక బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు కూడా కాంగ్రెస్ పార్టీ వరాల జల్లు కురిపించింది. ఆటో డ్రైవర్లకు ప్రోత్సాహకాలు, ఆర్టీసీ డ్రైవర్లకు హామీలు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామనే హామీ సహా, ప్రభుత్వ ఉద్యోగాలకు ఓపీఎస్ అమలు సహా ఉద్యోగాల భర్తీ, టీఎస్ పీఎస్సీ ప్రక్షాళన, ఒకసారి ఫీజు కడితే పోటీ పరీక్షల ఫీజు మినహాయింపు వంటి హామీలను మేనిఫెస్టోలో చేర్చింది. అటు బీఆర్ఎస్ సైతం దళిత బంధు కొనసాగింపు, దళితులకు అసైన్డ్ భూముల హక్కులు కల్పించే ప్రయత్నం, అనాథల కోసం ప్రత్యేక పథకం, ముస్లిం బడ్జెట్ పెంపునకు హామీలను తమ మేనిఫెస్టోలో చేర్చారు. ఓ వైపు, గత పదేళ్లలో అమలు చేసిన హామీలు సహా పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులకు మేలు చేసేలా కొత్త పథకాలను అమలు చేస్తామని అధికార బీఆర్ఎస్ చెబుతుండగా, విద్య, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగం, మహిళలకు మేలు చేకూరేలా మేనిఫెస్టోను రూపొందించినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ హామీలు తెలంగాణ ప్రజలను ఎంతవరకూ ఆకర్షించాయో తెలియాలంటే డిసెంబర్ 3 వరకూ వేచి చూడాల్సిందే.

## కెసిఆర్ ను మళ్లీ గెలిపిద్దామా?

ఆగాడా..? మనల్ని కలిశాడా? సమస్యలు విన్నాడా ? ప్రజలను కలవని ముఖ్యమంత్రి కెసిఆర్ కనీసం ఎమ్మెల్యేలు మంత్రులకు కూడా కలవడు. కొత్త సచివాలయం కట్టుకున్నా ఒక్క రోజు రాలే. మనల్ని కలవని, మనల్ని పట్టించుకోని కెసిఆర్ ను మళ్లీ గెలిపిద్దామా ? మల్లారెడ్డి కి ఓటు వేస్తె కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారు. సుదర్శన్ రెడ్డికి ఓటు వేస్తే మీకు అందుబాటులో ఉంటారు. సుదర్శన్ రెడ్డికి ఓటు వేయడం అంటే ధర్మానికి ఓటు వేయడం. అహంకారాన్ని అణచివేయడం. బొమ్మరాజుపేటలో భూములు అన్నీ గుంజుకొని పెద్దలకు కెసిఆర్ కట్టబెడుతున్నారు. నేను గజ్వేల్ కి వస్తున్నా అని తెలవగానే కెసిఆర్ కామారెడ్డికి పారిపోయాడు. గజ్వేల్ లో గెలిచేది ధర్మమే. నరేంద్ర మోడీ అండతో మీకు హామీ ఇస్తున్నా.. ప్రతి పేదవాడికి ఇంగ్లీష్ మీడియం విద్య ఉచితంగా అందిస్తాం. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందిస్తాం. నిరుద్యోగ బిడ్డలకు ఉద్యోగ నోటిఫికేషన్ వేస్తాం. ఇద్దరు ముసలి వాళ్లకు పెన్షన్ అందిస్తాం. డబుల్ బెడ్ రూం ఇల్లు అర్హులందరికీ ఇస్తాం. కెసిఆర్ చెంప చెళ్లుమనిపించేల తీర్పు ఇవ్వండి. ఆకలి తెలిసిన వాళ్ళం అధికారంలోకి వస్తే మీ బాధలు అన్నీ తీరుస్తాము. ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈటలరాజేందర్ అన్న అడుగుపెట్టిండు మన గెలుపు ఎవరూ ఆపలేరు. కెసిఆర్ ది రాక్షస పాలన. మల్లారెడ్డి స్థానికుడు కాదు. కబ్జాకారుడు. కోట్లు పెట్టి టికెట్ కొనుక్కుంటున్నారు. మళ్లీ సంపాదించుకుంటున్నారు. రాష్ట్రంలో అత్యధిక రైతుబంధు తీసుకుంటున్న వాడు మల్లారెడ్డి. డబుల్ బెడ్ రూం స్థానికులకు కాకుండా కమీషన్ కోసం బయటివారికి ఇచ్చారు. ఒక్క జూనియర్, డిగ్రీకాలేజీ కూడా ఇక్కడ పెట్టలేదు. నేను సమస్యల కోసం కొట్లడిన బిడ్డను. ప్రజల పక్షాన ఉన్నాను. బంగారు భవిష్యత్తు కావాలంటే బిజెపికి ఓటు వేయండి. మల్లారెడ్డి విద్య, వైద్యం వ్యాపారం చేస్తున్నారు తప్ప ఉంచితంగా పేదలకు అందించే ఏర్పాటు చేయలేదు.

## నేనే సీఎం

ముఖ్యమంత్రి అని ప్రకటనలు చేసేసుకుంటూ ఉంటారు. వీరి తీరు చూసి ఇతర పార్టీలు.. కాంగ్రెస్ ను గెలిపిస్తే ఆరు నెలలకో సీఎం వస్తారని అలాంటి పార్టీ మనకు అవసరమా అని విమర్శలు గుప్పిస్తూ ఉంటారు. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. పూర్తి స్థాయిలో ఎన్నికలపై దృష్టిసారించాల్సిన నేతలు.. తామే ముఖ్యమంత్రి అవుతామన్న ప్రకటనలు చేసుకుంటూ ప్రత్యర్థులకు చాన్సిస్తారు. కాంగ్రెస్కు ఓటేస్తే ఇదే పరిస్థితా అని ఓటర్లకూ అనుమానం కలిగేలా చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, సోనియాగాంధీ తనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వబోతున్నారని, పార్టీలో తనకంటే సీనియర్లు ఎవరూ లేరని భువనగిరి ఎంపీ, నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. తెలంగాణ కాంగ్రెస్ లో తన కంటే సీనియర్లు ఎవరూ లేరని ఆయన చెప్పుకున్నారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ నేతల్లోనే కాదు.. ఇతర రాజకీయ పార్టీల్లోనూ చర్చనీయాశం అయ్యాయి. తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో ఎవరికి వారు తానే సీఎం అని ప్రకటించుకుటూ ఉంటారు. రేవంత్రెడ్డి కాబోయే సీఎం అని ఆయన చెప్పుకోరు కానీ ఆయన అనుచరులు ప్రకటిస్తూనే ఉంటారు. ఇక జానారెడ్డి ముఖ్యమంత్రి పదవి తనను వెదుక్కుంటూ వస్తుందని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, జగ్గారెడ్డి, భట్టి విక్రమార్క, మధుయాష్కీ లాంటి నేతలు ఇప్పటికే తాము సీఎం రేసులో ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం అభ్యర్థుల జాబితా పెద్దగానే ఉన్నది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆరెస్ నాయకులు తరచూ ప్రస్తావిస్తూ కాంగ్రెస్లో డజన్మందికిపైగానే సీఎంలు ఉన్నారని ఎద్దేవా చేస్తుంటారు.కొంత మంది సీనియర్ నేతలు ముందు కాంగ్రెస్ గెలిస్తేనే కదా ఏ పదవి అయినా వచ్చేది.. ముందు గెలుపు మీద దృష్టి పెట్టాలని సీఎం పదవిపై కామెంట్ చేస్తున్న వారికి హితవు చెబుతున్నారు. 'కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వారే నేనే సీఎం అంటున్నారు. కాంగ్రెస్ నేతలు నేనే సీఎం అనడం మానేయాలి. సీఎంను అధిష్ఠానం నిర్ణయిస్తుంది. నాకు కూడా గతంలో సీఎం అవకాశం వచ్చిపోయింది. ముందు ఎన్నికల్లో గెలవండి. తర్వాత సీఎం పంచాయితీ' అని కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో సీనియర్ నేత హన్మంత రావు సీఎం రేసులో ఉన్న సీనియర్ నేతలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ నేతలంతా అసలు పదవుల గురించి మర్చిపోయి పార్టీ గెలుపు కోసం కష్టపడాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు. ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు ఎలా ఉన్నా అంతిమంగా అంతా ఒక్కతాటిపైనే ఉన్నామనే సంకేతాలు వెళితేనే పార్టీ గెలుస్తుందని ద్వితీయ శ్రేణి నాయకత్వం అంచనాగా ఉంది. ఇలాంటి ప్రకటనలపై కాంగ్రెస్ ను విమర్శిస్తున్న బీఆర్ఎస్ కు రేవంత్ రెడ్డి గట్టిగానే సమాధానం చెప్పారు. తమ పార్టీలో ఎవరైనా సీఎం కావొచ్చని అదే బీఆర్ఎస్ పార్టీలో సీఎం అవుతానని హరీష్ రావు చెప్పగలరా అని ప్రశ్నిస్తున్నారు. అలా చెబితే తెల్లవారే సరికి ఆయన జైల్లో ఉంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్లో ఎవరు సీఎం కావాలన్నది సీఎల్పీ భేటీలో మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకు పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుంది. కర్ణాటకలో డీకే శివకుమార్ విజయంలో కీలక పాత్ర పోషించినా ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతు సిద్దరామయ్యకు ఉండటంతో ఆయనకే సీఎం పీఠం అప్పగించారు. అయితే తాము శివకుమార్ కు ఇవ్వాలనుకుంటే ఇచ్చి తీరుతుంది. అంతిమంగా తాము అనుకున్నదే ప్రతిపాదించి.. ఆమోద ముద్ర వేయించుకుంటుంది.

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# అమ్ముడుపోతున్న అక్షరం

# విలువలు కోల్పోతున్న జర్నలిజం...



**తెలంగాణ ఉద్యమంలో అక్షరం ఆయుధమై తెలంగాణ రాష్ట్రం కొరకు గొంతెత్తింది... అందరి నోళ్ళల్లో ఆట పాట మాటగా అక్షరం రెండంచుల ఖడ్గమై గలాన్ని జలిపించింది కలాన్ని సంధించింది.. తెలంగాణ జాతి మొత్తం ఏకమై రాష్ట్రం సాధించుకుంది.. సంతోషం ఇప్పుడు ఎందుకు ఆ మాట అని ఆలోచిస్తున్నారా!? అయితే తప్పక ఇది చదవండి...**

✍ జయభేరి, హైదరాబాద్ :

విలువలు కోల్పోతున్న జర్నలిజం రాను రాను అక్షరం అమ్ముడు పోతుంది.. రాత గాడి కైనా పాటగాడైనా అమ్ముడు పోవాల్సిందే అన్నట్టుగా మరో చరిత్రకు శ్రీకారం చుడుతుంది ఈ ప్రభుత్వం. ఇక జర్నలిస్టుల ముసుగుతో మేము విలేకరులమంటూ ప్రతి నియోజకవర్గంలో 100 నుంచి 200 మంది ఫేక్ జర్నలిస్టులు తయారై ఒక కమిటీగా ఏర్పడి రాజకీయ నాయకుల దగ్గర కాసులు దండుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.. 200, 300 వాళ్ళ ఛానల్ కు సబ్స్క్రయిబర్స్ ఉన్న వాళ్లు మాది ఒక పెద్ద ఛానల్ అంటూ లోగో పట్టుకొని సెల్ ఫోన్తో వీడియోలు తీస్తూ అప్లోడ్ చేసే వారిని సోషల్ మీడియా వారియర్స్ గా తమను తామే పేర్కొంటూ పబ్బం గడుపుకుంటున్నారు.. అదేదో ఛానల్ కు నేనే చైర్మన్ అదేదో పేపర్ కి నేనే బాస్ను అన్నట్టుగా జీవితాన్ని కొనసాగించుకుంటున్న ఓ సదరు ఫేక్ జర్నలిస్టులు మీకే మిమ్మల్ని సంధించే ఈ కథనం ఒకసారి ఆలోచించండి... అక్షరం విజ్ఞానాన్ని బోధించాలి జర్నలిజం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల్ని జాగ్రత్తపరిచి చైతన్యం తుల్ని చేయాలి.. కానీ 500 రూపాయలు ఇస్తే పొద్దున్నుంచి సాయంత్రం వరకు ఆ నాయకుడికి భజన పడే జర్నలిజం అది ఒక జర్నలిజమా!?

**ఒక్క మీడియా సమావేశం ఉంది అంటే డబ్బులకు ఎగబడే రిపోర్టర్ల తీరు చూస్తే వారి జీవన పరిస్థితికి అర్థం పడుతుంది... చిల్లర కోసం ఫేక్ రిపోర్టర్లు మొత్తం జర్నలిజం సమాజాన్ని ప్రశ్నింపజేసేలా చేస్తుంది.. ఆర్ ఎన్ ఐ నెంబర్ లేని ఎన్నో ఆన్లైన్ పేపర్స్ పుట్టగొడుగుల పుట్టుకొచ్చి ఏదైనా దండాలు కొనసాగిస్తున్నారు.. విత్ఔట్ పర్మిషన్ తో కన్స్ట్రక్షన్స్ చేసే వారిపై తమ ప్రతాపాన్ని చూపిస్తూ మునిసిపల్ లో అధికారులను మచ్చిక చేసుకుని రిపోర్టర్ల ముసుగులో ఒక ఐడి కార్డును తయారు చేసుకుని వాటిని ఆధారంగా చేసుకొని వేలకు లక్షలకు పైగా డబ్బులు గుంజుతున్న నకిలీ రిపోర్టర్లను చూసి ఏమనుకోవాలి!? ఎలా వారి గురించి చెప్పాలి..!?**

జర్నలిజం అంటే అన్ని విషయాల్లోనూ సమ భావన సమాలోచన కలిగి ఉండాలి. కానీ అదే పనిగా పర్మిషన్ లేని కన్స్ట్రక్షన్ పడుతూ రోజుకు ఎంత దండుకున్నామో అని ఆలోచనలతో ముందుకు పోతున్న రిజిస్టర్ లేని పేపర్ జర్నలిస్టులారా ఒక్కసారి సిగ్గు పడండి... మనది ఒక బతుకేనా సందులలో పందుల వలె వీధులలో కుక్కల వలె అన్న శ్రీ శ్రీ మాటలు ఒక్కసారి ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోండి.. ఒకనాడు బతకనీకి బడిపంతులు ఉద్యోగం అన్నట్టు ఈనాడు బతకాలంటే జర్నలిస్టు ముసుగులో దంతాలు కొనసాగించవచ్చు అన్న ఆలోచన జర్నలిజాన్ని పెడదోవ పట్టిస్తోంది.. అక్షరం అమ్ముడు పోతుంది జర్నలిజం విలువలు కోల్పోతుంది... సిగ్గులేని సమాజాన్ని అగ్గి తోటి కడిగేయాలని సినీ కవి అన్నట్టుగా సిగ్గులేని ఈ జర్నలిస్టులను ఏం చేయాలో మీరే ఆలోచించండి... ఇక పెద్ద పేపర్లో అంటూ ముందుకు వచ్చి అందిన అవకాశాలను అదే అదనుగా వెనుకేసుకుంటూ వస్తున్న సదరు పెద్ద పత్రికల విలేకరులను సవినయంతో ప్రశ్నిస్తున్న...

**ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన అవకాశాలను అందిపుచ్చుకున్న తరవాత కూడా మళ్లీ మళ్లీ తామే కరువు బాధితుల్లా ఎగబడే ఓ నా జర్నలిస్టు మిత్రులారా మీ తోటి వారికి కూడా అందించే ప్రయత్నాన్ని ఎందుకు చేయలేక పోతున్నారు!? అందుకే కాబోలు చిన్న చిన్న పత్రికలు ఏర్పాటు చేసుకొని వాటికి రిజిస్ట్రేషన్ నెంబర్ లేకపోయినా నడిపించుకుంటూ కాలాన్ని నెట్టుకొస్తుంటే అది వాలి జీవన పరిస్థితిని అర్థం చేసుకొని వదిలేద్దామా లేదంటే సమాజాన్ని జర్నలిజాన్ని జర్నలిజం యొక్క విలువలని పెడదోవ పట్టిస్తున్న వీళ్లను పోలీసులకు పట్టిద్దామా అన్న ఆలోచనను మీరే నిర్ణయించుకోవాలి.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అయిన తర్వాత అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టుల జేఏసీల పేరుతో మూకుమ్మడిగా వసూళ్లకు దిగిన జర్నలిస్టులను చూస్తే ఎందుకోసమా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుంది అని అనిపించేలా ఉంటుంది... పైసలు ఇవ్వకుంటే ఒకలాగా రాస్తారు పైసలు ఇస్తే మరొక లాగా రాస్తే ఈ పరిస్థితిని ఎవరు ఆపాలి... నిజమైన జర్నలిజానికి కాలం చెల్లిపోయిందా అంటే అవుననే సమాధానం గట్టిగా వినిపిస్తోంది...**

రాష్ట్ర రాజకీయాల్లోనూ రియల్ ఎస్టేట్ దందా చేసే వాళ్లే ఎక్కువగా వారి ఆస్తులను అక్రమార్జనను అవినీతి కరెన్సీ కట్టలు పోగును కాపాడుకునేందుకే రాజకీయాల్లోకి వస్తుంటే... అదే కొవ్వులు బెదిరించి బతకడానికే అన్నట్టుగా జర్నలిజం లో మేము రిపోర్టర్లమే అంటూ గన్ మైకు పట్టుకుని ఓ ఆన్లైన్ పేపరు రిజిస్టర్ కానిది వాటిని పట్టుకొని వసూళ్లకు దిగే వారిని చూస్తే నిజమైన నికార్సైన జర్నలిస్టులకు సిగ్గు వేస్తోంది... అందుకే ఓ సీనియర్ జర్నలిస్టు పెద్ద పేపర్ల హవా పడిపోయింది సోషల్ మీడియాలో వచ్చే పేపర్ల హవా అదేనండి సోషల్ మీడియా అవా పెరిగిపోయింది అంటూ తన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు... అంటే ప్రింట్ మీడియాలో ముద్రణ అయ్యే పెద్ద పేపర్ల విషయంలో ఈరోజు ఈ విషయం రాస్తే రేపు మరుసటి రోజు ఆ వార్త పేపర్ లో వస్తుంది.. కానీ అదే సోషల్ మీడియాలో అయితే వెంటనే అది వార్త కానీ కథనం కానీ వెంటనే రావడం వల్ల ఒకింత రిజిస్టర్ లేని ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా వారికి అవకాశం గా మారుతుంది...

**రిజిస్టర్ లేనటువంటి ఆయా పత్రిక న్యూస్ ఛానల్ లను వెంటనే ప్రజలు గుర్తించి వీరి ఆగడాలను అరికట్టాలి... లేదంటే అవినీతి అక్రమాలు భూకబ్జాలు నేరాలు చేసిన వారికి వత్తాసు పలుకుతూ ఇలాంటి వారు రాసే రాతలు జనాలను ఏ వైపు దృష్టి సారిస్తారు... చెడ్డవానినైనా మంచివానిగా చిత్రీకరించే ఆయా ఛానల్ లను ఎవరు నియంత్రణ చేయాలి!? పత్రికా స్వేచ్ఛానికి భంగం కలిగించే ఇలాంటి రిజిస్టర్ లేనటువంటి అర్హత లేనటువంటి పత్రికలను అరికట్టకపోతే రాబోయే రోజుల్లో ప్రతివారు నేను జర్నలిస్టు ని నేను రిపోర్టర్ ని అని చెప్పుకొని రౌడీయిజానికి పాల్పడిన ఆశ్చర్యపోనక్కర్లేదు... నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకు చేతులెత్తి మొక్కిన రుణం తీరదు... కానీ జర్నలిస్టు ముసుగులో వసూళ్ల దందాలకు దిగుతున్న వారిని అరికట్టకపోతే ఆ ప్రభావం సమాజం మీద పడి ప్రజాస్వామ్య మనుగడకు చెంపపెట్టుగా మారుతుంది.. విషయ పరిజ్ఞానం ఉండదు ఆంగ్లం నుంచి తెలుగులోకి అనువదించడానికి వీలువదు కనీసం జర్నలిజం అంటే అర్థం తెలియని వారు సైతం రిపోర్టర్ను అంటూ ఏదో ఒక ఫేక్ కార్డును మెడలో వేసుకొని చిన్నచిన్న సాధ వ్యాపారం చేసుకునే వారిని కూడా వదలకుండా వసూళ్లకు దిగే వారిని కఠినంగా శిక్షించాల్సిందే...**

రాజకీయ నాయకులు సమాజాన్ని ఎంత ప్రభావితం చేస్తారో అలాగే రిజిస్టర్ లేని ఆయా పేపర్ ఎలక్ట్రానిక్ మీడియాల ప్రభావం కూడా అంతే స్పీడుగా చెడు ప్రభావాన్ని సమాజంలో పుట్టిస్తుంది... బతకడానికి ఏదైనా పని చేసుకొని బతకవచ్చు అంతేకానీ వసూళ్ల కోసమే దందాలు చేసుకుంటూ అక్రమ కట్టడాలపై నిగా పెట్టి అదే తడవుగా వసూలు చేస్తున్న ఆయా రిజిస్టర్ లేని పత్రిక ఛానల్ వారికి కాస్త అవగతం అయ్యేలా ఈ కథనం...

**సమాజాన్ని బాగు చేయనక్కరలేదు కనీసం పాడు చేయకుండా ఉంటే చాలు అది రాజకీయ నాయకుడైన జర్నలిస్టులైనా సరే ఎవరైనా సరే... అంతేకానీ అనుభవం ఉండదు ఆ ఛానల్, ఆ పేపర్ కి రిజిస్ట్రేషన్ ఉండదు లైసెన్స్ కావు అలాంటి వాటిలో పని చేస్తూ మేము రిపోర్టర్ల మీ అంటూ సమాజం మీద పడి దోచుకుంటున్న వాళ్లు రిపోర్టర్ల !? దొంగల!? వీళ్ళని ఏం పేరుతో పిలవాలి!**

మారుతున్న కాలంతో పాటు మారుతున్న సమాజానికి అక్షరం ఆయుష్షను పోయాలి అంతేకానీ జర్నలిజం అంటే చీదరించుకునే లాగా చేసే ఈ సమాజంలో ఇలాంటి దొంగ రిపోర్టర్లకు వెంటనే బుద్ధి చెప్పకపోతే సమాజం పూర్తిగా మలినం అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తాయి... అసలే 2023 సార్వత్రిక ఎన్నికల్లో ఇలాంటి రిజిస్టర్ లేని అనుభవం లేని రిపోర్టర్లు ఎక్కువగా తయారయ్యారు ప్రతి నియోజకవర్గంలోనూ వీళ్లదే హవా కొనసాగుతోంది... ఎంతసేపు రాజకీయ నాయకుల వైఫల్యాలను ఆయా పార్టీల తప్పిదాలను మాట్లాడడమే కాదు... మనలోనూ ఉన్న చీడపురుగులను తీసేయాలని ఉద్దేశంతో ఈ కథనాన్ని అందిస్తున్నాను... ఎందుకంటే మన కంట్లో నలుసు పెట్టుకొని వేరేవానిని ఎత్తి చూపడం ఎంతవరకు సమంజసం... అందుకే మన తప్పును ముందు ఒప్పుకుంటూ మనలో ఉన్న ఫేక్ రిపోర్టర్లను ఏరిపారేస్తూ వాస్తవానికి ప్రాణం పోస్తూ నిజం మాట్లాడుకుందాం వాస్తవాన్ని అక్షరంగా మారుద్దాం...



...✍ కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

సీనియర్ జర్నలిస్ట్

# 6 గ్యారెంటీలతో ఇంటింటి ప్రచారం





✍ జయభేరి, పరకాల :

నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ నడికూడ గ్రామం లో పరకాల నియోజకవర్గ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అదేశాల మేరకు ఇంటింటి ప్రచారం చేయడము జరిగినది. ఈందులో బాగంగా నడికూడ మండలం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్హల్ రావు ఆధ్వరంలో ప్రచారం చేయడం జరిగింది. ఇందులో నడికుడ గ్రామ కమిటీ అధ్యక్షుడు తల్లా నవీన్, మండల యువత అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, నడికుడ గ్రామ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి యుగేందర్ , గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి జీల శ్రీనివాస్, గ్రామ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్ష దుప్పటి విజేందర్, గ్రామ కమిటీ యువనేత అధ్యక్షుడు నేరెల్లా అరుణ్ కుమార్, మండల సీనియర్ నాయకులు రావుల సురేష్, దుప్పటి సదానందం, గ్రామ కార్యకర్తలు సంగాల విజయేందర్, అల్లూరి బాబు, దుప్పటి సంపత్ తధితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతము చేసినారు.

# గంగా జమున తహజీబ్ను కాపాడుతున్న కేసీఆర్ నే గెలిపించండి

**జయభేరి, ఉప్పల్ :**
కుల మతాలకతీతంగా పేదరికాన్ని పారదోలాలనే దార్శనికతతో బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉప్పల్ డివిజన్, మెయిన్ రోడ్ వద్ద గల "బడీ మజీద్" లో శుక్రవారం సందర్భంగా నమాజ్ లో పాల్గొన్నారు. అనంతరం మైనారిటీలను బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మద్దతు కోరారు. ఈ నేపథ్యంలో మైనారిటీ సోదరులు బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూనే, ఉప్పల్ లోని బడీ మజీద్ కు బౌండరీ వాల్ కట్టించాలని కోరడంతో, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలిచిన తర్వాత తప్పకుండా కట్టిస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీ వర్గాలకు భరోసానిస్తూ, భిన్న సంస్కృతులను, విభిన్న మత ఆచార సంప్రదాయాలను సమానంగా ఆదరిస్తూ గంగా జమున తహజీబ్ను కాపాడుతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ల సంక్షేమానికి, అభివృద్ధికి అమలుచేస్తున్న పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో అమలుకావడం లేదన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో ఇప్పటికే ఎన్నో పథకాలను అమలుచేస్తూ మైనారిటీల్లోని పేదరికాన్ని, వెనుకబాటును తొలగించేందుకు కేసీఆర్ కృషిచేస్తున్నారని తెలిపారు. మైనారిటీ వర్గాలను ఆదరిస్తూ పెద్దపీట వేసిన కేసీఆర్ కారు గుర్తుకు ఉప్పల్ నియోజకవర్గంలో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ మైనారిటీ ఇన్చార్జ్ బద్రుద్దీన్, డివిజన్ ప్రెసిడెంట్ జహంగీర్, ఉప్పల్ సర్కిల్ ప్రెసిడెంట్ అతిల్, బిఆర్ఎస్ నాయకులు ఇర్షాద్, రెహమాన్ షరీఫ్ నాందేర్, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.





# మేయర్ ను అడ్డుపెట్టుకొని అధ్యక్షుడి ఇష్టారాజ్యం



## బడుగు బలహీన వర్గాల బిడ్డ తోటకూర వజ్రష్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం...
### - కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్

**జయభేరి, మేడిపల్లి :**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు గురించి బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. బోడుప్పల్ మేయర్ ను అడ్డుపెట్టుకొని బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రచార కమిటీలో పేరు లేకపోవడం బాధాకరం, అదేవిధంగా ఒక డివిజన్ కి పరిమితం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1200 వందల మంది బలిదానం అవుతుంటే చూడలేక తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్లో బడుగు బలహీన వర్గాల బిడ్డకు టికెట్ కేటాయించడం తో ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరామని ఎలాంటి డబ్బులకి ప్రలోభాలకు లొంగి పోలేదు అన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్, దాన గళ్ళ యాదగిరి, బొమ్మక్ రమేష్, కొత్త కిషోర్ గౌడ్, విశ్వం గుప్త, ఆసర్ల బీరప్ప, పడతం లోకేష్, కొండ రామచందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



- కేసీఆర్ దివ్యాంగులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నారు
- రావుల శ్రీధర్ రెడ్డి, ఉప్పల్ ఎన్నికల ఇంఛార్జి



**జయభేరి, ఉప్పల్ :**
నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిస్తున్నారు ఉప్పల్ నియోజకవర్గ దివ్యాంగులు. మల్లాపూర్ VNR గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం లో తమ ఓటు కేసీఆర్ గారి కారు గుర్తుకే అని స్పష్టం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగుల భాధలు తెలుసుకొని అక్కున చేర్చుకున్న ఏకైక పార్టీ BRS అని, 500 ఉన్న పెన్షన్ ను 3016 కు పెంచి తిరిగి ఈనాడు 6000 రూపాయలకు పెంచుతూ మనకు కొండంత ధైర్యాన్ని అందించి కేసీఆర్ ఆత్మబంధువుగా నిలుస్తున్నారు అని అన్నారు. అందుకే కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాల్సిన భాధ్యత మనపై ఉందని, అలాగే మన ఉప్పల్ లో గులాబీ జెండాను ఎగురవేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించడంలో తమ వంతు పాత్ర పోషించాలని ఈ వేదిక ద్వారా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, వికలాంగుల సంఘాల నాయకులు మొహమ్మద్ మున్నా, వెంకట్, జగదీష్, యాదగిరి, అంజిమ్, నాగలక్ష్మి, అంకలప్ప వికలాంగులు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలిని తలపించిన బిఎల్ఆర్ ఇంటింటి ప్రచారం

**జయభేరి, ఉప్పల్ :**
ఉప్పల్ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ప్రచారంలో స్పీడ్ పెంచిన బండారి లక్ష్మారెడ్డి, గురువారం ఉప్పల్ సర్కిల్లోని రామంతాపూర్ డివిజన్ లో వాసవి నగర్, కామాక్షిపురం, వివేక్ నగర్, శ్రీనివాసపురం ఈస్ట్, ఓల్డ్ రామంతాపూర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ.. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ భారీ ఎత్తున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలు కాలనీల ప్రజలు జనసంద్రంగా తరలివచ్చి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ నేథ్యంలో బండారి లక్ష్మారెడ్డికి రామంతాపూర్ డివిజన్ ప్రజలు వీర తిలకం దిద్ది.. మంగళ హారతులతో విజయోస్తూ అంటు దీవించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి ప్రచారం చేస్తూ, ప్రభుత్వ పథకాలను, కేసీఆర్ బీమా ప్రతీ ఇంటికి ధీమాను, మేనిఫెస్టోను ప్రజలకు స్పష్టంగా వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. ప్రజాదరణతో ముందుకు సాగుతూ, చిరు వ్యాపారులను కలుసి, బట్టల షాపులో మిషిన్ కుట్టి, హోటల్లో పూరీలు వేసి, మీ పనిలో సాయపడతానంటూ, వారి ఓట్లు తనకు వెయ్యాలని అభ్యర్ధించారు. ఈ పాదయాత్రలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








## గుండ్లపోచంపల్లిలో ఘనంగా సదర్ వేడుకలు

**జయభేరి, మేడ్చల్ :**
దున్నరాజుల విన్యాసాలు, వీక్షకుల కేరింతల నడుమ సదర్ ఉత్సవాలు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఘనంగా జరిగాయి. యాదవ సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో మున్సిపల్ చైర్పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు పాల్గోని యాదవులను సత్కరించారు. సదర్ సందర్భంగా యాదవులు నిర్వహించిన దున్నపోతుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు రాము యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు మల్లిఖార్జున్,జైపాల్ రెడ్డి, భేరి బాలరాజు, హేమంత్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు మల్లేష్ యాదవ్,నర్సిగ్ యాదవ్, మహేష్ యాదవ్, సురేశ్ యాదవ్, బాలరాజ్ యాదవ్, సంపత్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ కు మా సంపూర్ణ మద్దతు



**జయభేరి, ఏ.ఎస్.రావు నగర్ :**
ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కాపు సంఘ భవనంలో, అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కాపు కులాల ఐక్యవేదిక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సభాధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో 40వేల ఓటర్లు ఉన్నటువంటి కాపులు, తమ సామాజిక వర్గానికి ఒక ఫంక్షన్ హాలు ఏర్పాటు చెయ్యాలని, రాజకీయంగా తమకు ప్రాధాన్యత కల్పించాలని, వంగవీటి మోహనరంగా రావు స్ఫూర్తితో బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తనకు సంపూర్ణ మద్దతిచ్చిన కాపులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, కెసిఆర్ కాపుల కమ్యూనిటీ హాల్ కోసం హైటెక్ సిటీలో 7ఎకరాల స్థలాన్ని కేటాయించారని గుర్తుచేశారు. కాపులకు రాజకీయంగా ప్రాధాన్యత ఉంటుందని హామీనిచ్చారు. తనకు టికెట్ రాగానే ఉప్పల్ నియోజకవర్గ అభివద్ధి కొరకు సీఎం కేసీఆర్ తో మాట్లాడి 40 కోట్ల నిధులు మంజూరు చేపించానని, ఉప్పల్ నియోజకవర్గానికి 100పడకల ఆసుపత్రి తీసుకొచ్చానన్నారు. తన దృష్టికి తీసుకొచ్చిన ఫంక్షన్ హాల్ కోసం తప్పకుండా కృషి చేస్తానంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ సభలో కాపు నాయకులు మాట్లాడుతూ.. కాపుల అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో మొదలైన తెలంగాణ ఉద్యమంలో, కొట్లాడి సాధించిన తెలంగాణలో నీళ్లు, నిధులు నెరవేరాయంటూ, కెసిఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తే, పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. బండారి లక్ష్మారెడ్డి సౌమ్యుడంటూ, తన బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి ఉచితంగా విద్య అందిస్తూనే, ఎంతోమందికి ఆపదలో ఆదుకున్నారన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాపులందరికీ అన్నివేళలా అండగా ఉండే బండారి లక్ష్మారెడ్డి గారి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ దాసరి ప్రసాద్, కోశాధికారి వి.నాగు మాజీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, కాపు కులాల పెద్దలు, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, కొత్త రామారావు, పి.పావని రెడ్డి, ఏ.వి.ఆర్ దత్తు, శంకర్ బాబు, నానాజీ, రామ్మోహన్, సత్యనారాయణ, శ్రీనివాస్, లక్ష్మీకాంతయ్య, నాగన్న, మధుసూదన్, లక్ష్మీనారాయణ, మురళి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన మేడిపల్లి ప్రశాంత్ రెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**
రామంతపూర్ డివిజన్ రామ్ శంకర్ నగర్ లో ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో మేడిపల్లి ప్రశాంత్ రెడ్డి, కాలనీవాసులు 40 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీలోకి గులాబీ కండువా కప్పి వారిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, బాబు యాదవ్, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## లక్ష్మీనారాయణ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపిన బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, చర్లపల్లి:**
చర్లపల్లి డివిజన్, నెహ్రూ నగర్ కాలనీలో మేస్త్రిగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ గారు సోమవారం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కి గురయ్యి గాంధీ హాస్పటల్ లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి లక్ష్మీనారాయణ ఇంటికి చేరుకుని వారి అంత్యక్రియల్లో పాల్గొని విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, మీ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా మా BLR ట్రస్ట్ సహాయపడుతుందని ధైర్యం చెప్పి, లక్ష్మీనారాయణ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.



## మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. మరింత అభివృద్ధి

**జయభేరి, మేడిపల్లి :**
బీఆర్ఎస్ పాలన గడప గడపకు సంక్షేమం అందిందని, కారు గుర్తుకు ఓటువేసి మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ని గెలిపించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. నగర పరిధిలోని 14, 24వ డివిజన్లలో కార్పొరేటర్లు పాశం శశిరేఖ బుచ్చియాదవ్, ఏంపల్ల అనంత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ పాల్గొని ప్రజల కోసం సీయం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను తెలియజేస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. మరోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మేడ్చల్ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం బుచ్చి యాదవ్,అలవాల దేవేందర్ గౌడ్, పప్పుల అంజిరెడ్డి,జావీద్ ఖాన్, మల్లం వెంకటేష్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ను ఓడించడానికి ప్రజలు సిద్ధం

**జయభేరి, కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజికవర్గంలో గాజులరామారం చంద్ర గిరి నగర్ లో బీజేపీ కార్నర్ మీటింగ్ జరిగింది. బిఆర్ యస్ పార్టీని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈటెల అన్నారు.. బిజెపి కార్నర్ మీటింగ్ కు వివిధ బస్తీల నుండి, కాలనీల నుండి ప్రజలు హాజరై కెసిఆర్ పాలన పోవాలని కోరుకుంటున్నారని బిజెపి నాయకుడు ఈటెల అన్నారు. డబల్ బెడ్ రూంలు, రేషన్ కార్డులు , నిరుద్యోగులకు నౌఖరిలు లేక పోవడం ప్రజలందరూ బిఆర్ యస్ ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.. ఎన్నికల ప్రచారం లో భాగంగా కుత్బుల్లాపూర్ చంద్రగిరి నగర్ లో అభ్యర్థి శ్రీశైలం తో కలసి ప్రచారం లో పాల్గొన్నారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఒక్కో నియోజికవర్గంలో 100 కోట్లు పంచి గెలవాలని కేసీఆర్ డబ్బులు పంపుతున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ కి ఓటు వేస్తే పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇస్తారని నమ్మకం లేదు. కేసీఆర్ కు దెగ్గరగా ఉండి ఆయన చేసిన అరాచకాలు చూసిన మనిషి నేనని అన్ఆరు. .

jayabheridaily.com
ప్రభాత జయభేరి


# కాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ

### కరీంనగర్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



**జయభేరి, కరీంనగర్, నవంబర్ 17**

కాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ అని, ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఇక్కడి ప్రజలను 58 ఏండ్లు ఏడిపించిన పార్టీ అని ముఖ్యమంత్రి కేసీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమం మొదలైనప్పటి నుంచి ఎన్నో విజయాలకు కరీంనగర్ గడ్డ కేంద్ర బిందువుగా ఉన్నదని సీఎం గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి, ప్రజలకు, వ్యక్తిగతంగా తనకు ఎన్నో విజయాలను అందించిన కరీంనగర్ గడ్డకు తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని చెప్పారు. 'ఈ సభ జరుగుతున్న ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్కు ఒక ప్రత్యేకత ఉన్నది. తెలంగాణ ఉద్యమ చరిత్రలో 2011, మే 17న మొట్టమొదటి సింహగర్జన సభ ఈ కాలేజీ వేదికగానే జరిగింది. తెలంగాణ రాష్ట్రం తీసుకరాకపోయినా, ఉద్యమాన్ని విరమించినా నన్ను రాళ్లతో కొట్టి చంపండి అని నాడు జరిగిన సభలో నేను చెప్పిన. ఆ సభకు ఎవరూ ఊహించనంత మంది వచ్చి జయప్రదం చేశారు. గంగుల కమాలకర్ చెప్పినట్లు దళితబంధు, రైతుబంధు, రైతు బీమా లాంటి అనేక మంచి కార్యక్రమాలను కరీంనగర్ వేదిక నుంచే ప్రారంభించుకున్నాం. తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ ప్రజలకు, వ్యక్తిగతంగా నాకు అనేక విజయాలను అందించిన ఈ కరీంనగర్ మట్టి నేను శిరసు వంచి నమస్కరిస్తున్నా' అని చెప్పారు.'కాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ. ఉన్న తెలంగాణను ఊడగొట్టి మనలను 58 ఏళ్లు ఏడిపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. 1969లో ఉద్యమం చేస్తే 400 మందిని కాల్చిచంపిన పార్టీ. 2004లో మనతో పొత్తుపెట్టుకుని రాష్ట్రంల, కేంద్రంల అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత ఆర్నెళ్లకో, ఏడాదికో తెలంగాణ ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలు దోకా చేశారు. 13, 14 ఏండ్లు కొట్లాడితే తెలంగాణ ఇచ్చేందుకు ముందుకొచ్చారు. తర్వాత మళ్లీ వెనుకకు పోయారు. అంతేగాక టీఆర్ఎస్ పార్టీని చీల్చే ప్రయత్నం చేశారు. దాంతో కేసీఆర్ శవయాత్రనో, తెలంగాణ జైత్రయాత్రనో ఏదో ఒకటి జరగాలని నేను ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన. ఆ దీక్ష కూడా ఈ కరీంనగర్ గడ్డనే వేదికైంది. నన్ను అలుగునూ చౌరస్తాలో అరెస్టు చేసి ఖమ్మం జైల్లో పెట్టారు. ఇలాంటి అనేక ఉద్యమ ఘట్టాల్లో ప్రథమ స్థానంలో ఉండేది కరీంనగర్ మట్టి, కరీంనగర్ గడ్డ' అని సీఎం కరీంనగర్ నేలపై తనకున్న అపారమైన ప్రేమను చాటుకున్నారు.'ఇక్కడి నుంచే ఉద్యమం మొదలైంది కాబట్టి ఇక్కడ నేను రెండు విషయాలు చెప్పదల్చుకున్నా. ఒక దేశమైనా, రాష్ట్రమైనా బాగుందా.. లేదా..? అని చూసేందుకు రెండు కొలమానాలు ఉంటాయి. అందులో ప్రధానమైనది తలసరి ఆదాయం. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు తలసరి ఆదాయంలో దేశంలో మన ర్యాంకు పంతొమ్మిదో, ఇరవైయ్యో ఉండె. పదేళ్ల బీఆర్ఎస్ పాలన తర్వాత నా తెలంగాణ 3.18 వేల తలసరి ఆదాయంతోటి దేశంలోనే నెంబర్ 1గా ఉన్నది. కడుపు నోరు కట్టుకుని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నం కాబట్టి ఇయ్యాల ఈ స్థాయికి వచ్చినం. రెండో గీటురాయి తలసరి విద్యుత్ వినియోగం. 2014లో తలసరి విద్యుత్ వినియోగం 1,122 యూనిట్లు ఉండె. దేశంలో మన ర్యాంకు ఎక్కడో ఉండె. ఇప్పుడు 2,040 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగంతోటి దేశంలో మనమే నెంబర్ 1గా ఉన్నాం' అన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో తెలంగాణలో 24 గంటల పాటు నల్లా నీళ్లు ఉండే స్కీం ఏర్పాటు చేస్తున్నాం.. ఎప్పుడు తిప్పుకుంటే అప్పుడే నీళ్లు వచ్చేటట్టు, ఆ దిశగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గంగుల కమలాకర్ నేతృత్వంలో కరీంనగర్ పట్టణం ఎంతో సుందరంగా తయారైంది. కరీంనగర్ పట్టణం అని కాకుండా, కరీంనగర్ నరగం అని పిలవాలనిపిస్తోంది. గంగుల కమలాకర్ మొండి మనిషి, పట్టిన పట్టు విడవడు కాబట్టి వెంటపడి ఆ మానేరు రివర్ పంట్ర్ కట్టిస్తున్నాడు. కరీంనగర్లో చౌరస్తాలు, రోడ్లు, సందులు అద్భుతంగా తయారయ్యాయి. అద్దంలో చూపించిన స్పష్టమైన తేడా కనబడుతుంది. ప్రజల యెడల అభిమానం ఉండి, పని చేసే ప్రభుత్వం ఉంటే, అభివృద్ధి ఎలా ఉంటుందో దానికి కరీంనగర్ అభివృద్ధి నిదర్శనం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఒకసారి మానేరు రివర్ ఫ్రంట్ పూర్తయితే కరీంనగర్ పట్టణం పర్యాటక ప్రాంతంగా మారే అవకాశం ఉంటుంది. ఇప్పటికే సందర్శకులు వస్తున్నారు రూ. 410 కోట్లతో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. మానేరు మునుపు ఎలా ఉండేనో ఆలోచించాలి. నెత్తి మీద డ్యాం ఉన్న కరీంనగర్కు నీళ్లు రాని పరిస్థితి. ఇవాళ ప్రతి రోజులు నీళ్లు వస్తున్నాయి. రాబోయే కొద్ది రోజుల్లో తెలంగాణలో 24 గంటల పాటు నల్లా నీళ్లు ఉండే స్కీం ఏర్పాటు చేస్తున్నాం.




## సీఎంఆర్ కాలేజి సిబ్బందిని అడ్డుకున్న గ్రామస్తులు

**జయభేరి, మేడ్చల్ :**

మంత్రి మల్లారెడ్డి రూటే సపరేటు ఎన్నికల వేళ ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు మంత్రి మల్లారెడ్డి తమ సీఎంఆర్ కళాశాల సిబ్బందిని రంగంలోకి దింపారు. శుక్రవారం రాయిలపూర్ గ్రామంలో కళశాల సిబ్బంది ప్రజలను కలిసి వారి ఫోన్ నెంబర్లు సేకరిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని గ్రామస్తులు వారిని అడ్డుకున్నారు.కళాశాలల్లో విద్య బుద్ధులు నేర్పాల్సిన అధ్యాపకులు బిఆర్ఎస్ కార్యకర్తల ఇంటింటికి తిరుగుతూ ఆన్ లైన్ ద్వారా డబ్బులు పంపిణీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామ కాంగెస్ నాయకుడు వెంకట్రామిరెడ్డి ఆరోపించారు. సొంత కార్యకర్తలను నమ్మని మంత్రి మల్లారెడ్డి ఓటమి భయంతోనే ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని ఆయన ఆరోపించారు.

## కారు దిగి.. చేయి నీడలో ప్రయాణం...



ఇందిరమ్మ రాజ్యంలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని విశ్వాసంతో పరకాల నియోజకవర్గ అభ్యర్థి రేగూరి ప్రకాష్ రెడ్డి అద్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారు.. ఇంట్టి తిరుపతిరెడ్డి, నరగాని కుమారస్వామి, బసిక రమేష్ యాదవ్, బొట్ల ప్రేమసాగర్, పిడుగు గట్టుమల్లు, బసిక శశిధర్, నక్కా కొమురయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్క విజయ్, పార్లమెంటరీ కో-ఆర్డినేటర్, బొమ్మలరాజు రమేష్, బొమ్మలరాజుల తదితరులు పాల్గొన్నారు..... జయభేరి, పరకాల

▶▶ మొదటిపేజీ తరువాయి

## ప్రశాంతంగా పోలింగ్

అన్నారు. ఎన్నికల్లో హింసకు తావు లేదని వెల్లడించారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి ఛత్తీస్గఢ్లో 37.87% పోలింగ్ నమోదుకాగా...మధ్యప్రదేశ్లో 45.40%పోలింగ్ జరిగినట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. తాను ముఖ్యమంత్రి రేసులో లేనని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు. 2013,2018లోనూ తాను ఈ పదవి కోసం పోటీ చేయలేదని, ఇప్పుడు కూడా అదే విధంగా ఉన్నానని తేల్చి చెప్పారు. తమ పోటీ అంతా అభివృద్ధి చేయడంలోనే ఉంటుందని తెలిపారు. ఛత్తీస్గఢ్లో మహిళా ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ బూత్లకు తరలి వస్తున్నారు. ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం పోలింగ్ 23% చేరుకుంది. ఛత్తీస్గఢ్లో కాంగ్రెస్ 75 సీట్లకు పైగా గెలుచుకుంటుందని ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీతో పోటీ లేనే లేదని స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఉమా భారతి ఓటు హక్కు వినియోగించుకునేందుకు టికమ్గఢ్లోని సొంత నియోజకవర్గమైన దుండకి చేరుకున్నారు. మధ్యప్రదేశ్ పోలింగ్లో పలు చోట్ల ఉద్రిక్తత ఘటనలు జరిగాయి. కాంగ్రెస్,బీజేపీ కార్యకర్తలు రాళ్లు రువ్వుకున్నారు. ఈ ఘర్షణలో బీజేపీ నేత రాకేశ్ శుకా గాయపడ్డారు. భింద్ జిల్లాలో జరిగిన గొడవలో ఆయనకు గాయాలయ్యాయి. ఉదయం 11గంటల సమయానికి మధ్యప్రదేశ్లో 28.18%పోలింగ్ నమోదు కాగా...ఛత్తీస్గఢ్లో 19.67%పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటల కన్నా ముందే వచ్చి ఓటు వేసిన వాళ్లకి ఇండోర్లోని ఓ హోటల్ నిర్వాహకులు అందరికీ ఉచితంగా పోహా పంపిణీ చేశారు. మధ్యప్రదేశ్లో మొరెనా జిల్లాలో కాల్పులు కలకలం రేపాయి. ఓటింగ్లో రిగ్గింగ్కి పాల్పడాలని చూసిన కొందరు ఉన్నట్టుండి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఉదయం 9 గంటల నాటికి ఛత్తీస్గఢ్లో 5.71% పోలింగ్ జరగ్గా...మధ్యప్రదేశ్లో 11.13% పోలింగ్ నమోదైంది. కమల్నాథ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యప్రదేశ్ ఓటర్లు బీజేపీ అవినీతి పాలనతో విసిగిపోయారని మండిపడ్డారు. ఈ సారి ప్రజలు సరైన నిర్ణయం తీసుకుంటారన్న నమ్మకముందని వెల్లడించారు. ఛత్తీస్గఢ్ పటాన్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ, జనతా కాంగ్రెస్ ఛత్తీస్గఢ్ పార్టీల మధ్య త్రిముఖ పోరు జరగనుంది.కేంద్ర మంత్రి,నర్సింగ్పూర్ బీజేపీ అభ్యర్థి,కేంద్ర మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసారి బీజేపీ గెలిస్తే ఆయనే ముఖ్యమంత్రి అభ్యర్థిగా అంటు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి, బుద్నీ బీజేపీ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. ప్రతిచోటా ప్రజల్లో చాలా ఉత్సాహం కనిపిస్తోందని అన్నారు. రాష్ట్రంలోని అక్కాచెల్లెళ్లు, యువత, వృద్ధుల ప్రేమ లభిస్తోంది అన్నారు. ఓటు వేసే ముందు ఓ ఆలయంలో సీఎం పూజలు చేశారు. ఆలయం వెలుపల నిలబడిన మహిళలు ఆయనకు స్వాగతం పలికారు. మధ్యప్రదేశ్ లో 230 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది.మధ్యప్రదేశ్లో 2,533 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 5 కోట్ల 60 లక్షల మంది ఓటర్లు నిర్ణయించనున్నారు. బాలాఘాట్,మాండ్లా,దిండోరి జిల్లాల్లోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. మిగిలిన నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరిగిందిపోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించారు. రాష్ట్రంలో 64,523 ప్రధాన పోలింగ్ కేంద్రాలు, 103 సహాయక పోలింగ్ కేంద్రాలు కలిపి మొత్తం 64,626 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సంఖ్య 17,032 అదే సమయంలో ముంపు ప్రాంతాల సంఖ్య 1,316గా ఉంది. ఎన్నికలకు ఆటంకం కలిగించిన 4,028 మందిని గుర్తించారు. అందరిపై నిఘా పెట్టారు. రాష్ట్రంలోని 5,160 పోలింగ్ కేంద్రాల్లో పూర్తిగా మహిళా పోలింగ్ సిబ్బంది ఉంటారని, ఈ పోలింగ్ కేంద్రాల్లో మహిళా అధికారులు, సిబ్బంది ఉంటారని, దివ్యాంగులను దృష్టిలో పెట్టుకొని మొత్తం 183 పోలింగ్ కేంద్రాలను వికలాంగులకు కేటాయించారు. 371 యూత్ మేనేజ్డ్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 2,536 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## కరెంట్ తీగలు పట్టుకుంటారా

వైర్లు పట్టుకోవాలని తెలిపారు. ప్రతీ రాత్రి అనాడు జాగరమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులకు జాగారమే అని కీలక వ్యాఖ్యలు చేశారు. కరెంట్ కావాలా కాంగ్రెస్ కావాలా ఆలోచించండి అని తెలిపారు. రైతు బంధు ఎవ్వరైనా ఆలోచన చేశారా? అని ప్రశ్నించారు. రైతు గుండె దైర్యంతో, రైతు బంధు వస్తుంది అనే ధీమాతో రైతులు ఉన్నారని అన్నారు. మంచిర్యాలకు మెడికల్ కాలేజీ తెచ్చింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. ఐటి హబ్ కావాలా... పేకాట క్లబ్ కావాలా... అని ప్రశ్నించారు. స్కీంలు కావాలంటే కారుకు స్కాంలు కావాలంటే కాంగ్రెస్ కి వేయండని తెలిపారు. రాబందుల చేతుల్లో పడి చావండని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు సిద్దిపేట జిల్లాలో మంత్రి హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. రేవంత్ ది వ్యవసాయం చేసిన మొఖమేనా? అని ప్రశ్నించారు. గజ్వేల్ లో కాంగ్రెస్ అభ్యర్థి పత్తా లేదని వ్యంగాస్త్రం వేశారు. సిద్దిపేటలో నాకు లక్ష మెజారిటీ ఇచ్చారని అన్నారు. గజ్వేల్ లో పెద్ద సారు కేసీఆర్ కి నాకంటే ఎక్కువ మెజారిటీ ఇవ్వాలన్నారు. బూతులు మాట్లాడే నాయకులకు పోలింగ్ బూత్ లో మీ ఓట్లతో సమాధానాలు ఇవ్వండి అని మంత్రి అన్నారు. పెద్ద మనిషిని పట్టుకుని ఒకటే బూతులు తిడుతున్నారని అన్నారు. కటిక వేస్తే వచ్చే కరెంట్ కావాలా..? కటిక చీకట్ల కాంగ్రెస్ కరెంట్ కావాలా..?అని ప్రశ్నించారు. కర్ణాటక లో కాంగ్రెస్ వచ్చాక మూడు గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు. రేవంత్ రెడ్డి 10HP మోటర్ కొనాలి అంటున్నారని తెలిపారు. రేవంత్ ది వ్యవసాయం చేసిన మొఖమేనా? అని ప్రశ్నించారు. పొరపాటున కాంగ్రెస్ కి ఓటేస్తే మూడు గంటల కరెంట్ వస్తుందని అన్నారు.

**వ్యవసాయం చేసే మొహమా...**

సిద్దిపేట జిల్లాలో మంత్రి హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. రేవంత్ ది వ్యవసాయం చేసిన మొఖమేనా? అని ప్రశ్నించారు. గజ్వేల్ లో కాంగ్రెస్ అభ్యర్థి పత్తా లేదని వ్యంగాస్త్రం వేశారు. సిద్దిపేటలో నాకు లక్ష మెజారిటీ ఇచ్చారని అన్నారు. గజ్వేల్ లో పెద్ద సారు కేసీఆర్ కి నాకంటే ఎక్కువ మెజారిటీ ఇవ్వాలన్నారు. బూతులు మాట్లాడే నాయకులకు పోలింగ్ బూత్ లో మీ ఓట్లతో సమాధానాలు ఇవ్వండి అని మంత్రి అన్నారు. పెద్ద మనిషిని పట్టుకుని ఒకటే బూతులు తిడుతున్నారని అన్నారు. కటిక వేస్తే వచ్చే కరెంట్ కావాలా..? కటిక చీకట్ల కాంగ్రెస్ కరెంట్ కావాలా..?అని ప్రశ్నించారు. కర్ణాటక లో కాంగ్రెస్ వచ్చాక మూడు గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు. రేవంత్ రెడ్డి 10HP మోటర్ కొనాలి అంటున్నారని తెలిపారు. రేవంత్ ది వ్యవసాయం చేసిన మొఖమేనా? అని ప్రశ్నించారు. పొరపాటున కాంగ్రెస్ కి ఓటేస్తే మూడు గంటల కరెంట్ వస్తుందని అన్నారు.గజ్వేల్ లో తిరిగే బీజేపీ అభ్యర్థిని గ్యాస్ సిలిండర్ 1200రూపాయలు ఎందుకు అయ్యిందని నిలదీయండి అన్నారు. ఈ రాష్ట్రంలో బిజెపి వస్తుందా..? అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో బీజేపీ ఒక్క సీటు వచ్చింది.. ఈ సారి డక్ ఔట్ అవుతుందని తెలిపారు. బీజేపీకి ఓటేస్తే మీ బావి కాడ మీటర్ వస్తుందన్నారు. కేసీఆర్ కి ఓటేస్తే 24 గంటల కరెంట్ వస్తుందని తెలిపారు. బీజేపీ పార్టీకి గజ్వేల్ లో ఓటు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. నిన్న మొన్నటి వరకు గజ్వేల్ అభివృద్ధి చెందిందని లొల్లి పెట్టారని గుర్తుచేశారు. గజ్వేల్ అభివృద్ధికి కాళ్ళలోకి కట్టెలు పెడుతున్నారు ఇతర పార్టీల నాయకులు అంటూ మండిపడ్డారు. కులం పేరుతో, బంధువుల పేరుతో గజ్వేల్ వస్తున్నారని తెలిపారు. నవంబర్ 30 తర్వాత గజ్వేల్ లో కేసీఆర్ తప్ప ఎవ్వరు ఉండరని అన్నారు. కంటికి రెప్పలా కార్యకర్తలను కాపాడుకుంటామని మంత్రి అన్నారు.

## ఫార్మ్ హౌస్ లోనే కేసీఆర్ వుండిపోతారు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రజల బాగు కోసమే కాంగ్రెస్ మేనిఫెస్టో. ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్లో కేసీఆర్ సర్కార్ అవినీతికి పాల్పడింది. కొద్ది రోజులుగా కేసీఆర్కు భయం పట్టుకుంది.. ఆయన గొంతులో ఆందోళన కనిపిస్తున్నది. ఎప్పుడూ ఫార్మ్ హౌస్లోనే ఉండే కేసీఆర్ ఇక.. అక్కడే ఉండిపోతరు.. జనాలు బై బై కేసీఆర్.. టాటా కేసీఆర్ అంటరు. విద్యార్థులు, ఉద్యోగుల బలిదానాలు చూసి సోనియా తెలంగాణ ఇచ్చారు. జనాలు బాగు పడతారని తెలంగాణ ఇస్తే.. జనాలను దోచుకునే వాళ్లు రాజ్యమేలు తున్నారని అన్నారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలను ఇచ్చినట్టే.. ఇక్కడా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం. కర్ణాటకలో చెప్పిన ప్రతి హామీనీ మేం నెరవేరుస్తున్నాం. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను బరాబర్ అమలు చేసి తీరుతాం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేబినెట్ ఏర్పాటైన తొలి రోజే వాటిపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. .





## బిజెపి.. బీఆర్ఎస్ ను పులిమేరల వరకు తరిమికొట్టండి

**జయభేరి, సూర్యాపేట :**

ముస్లింలకు, క్రిస్టియన్లకు, దళిత బహుజనలకు వ్యతిరేక పార్టీ బిజెపిని దేశం పులిమేరల వరకు తరిమికొట్టండి. క్రిస్టియన్ మైనార్టీ దళిత బహుజన రాజ్యం కోసం శ్రమిస్తున్న బి.ఎస్.పిని బలపరచండి. బీయస్పి సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఒట్టే జానయ్య యాదవ్. బిజెపి వారు గ్యాస్ ధరల పెంచి, పెట్రోలు పెంచి, ఎరువుల ధరలు పెంచి గుడులు మతం పేరిట మారణ హోమం చేస్తుంటే కనీసం దేశంలో దళిత బహుజనులు ఆదివాసీల మహిళల ను వివస్త్రను చేసి ఊరేగిస్తుంటే మాట్లాడని సంకినేని వెంకటేశ్వరరావు, జగదీశ్వర్ రెడ్డి దళిత ద్రోహులు, బహుజనుల వ్యతిరేకులు ఎంతసేపైనా మీరు మా కాళ్ళ కిందనే ఉండాలని చెప్పగానే చెప్పే దొరలు, నామమాత్రంగా కుక్కలకు బొక్కలేసినట్టుగా నామినేట్ పదవులు ఇచ్చి వాళ్లకు అనుకూలంగా వాళ్ల కాళ్లకు చెప్పులు తొడిగే విధంగా మలుచుకొని వాళ్ళ పల్లకి మూవీ బోయలుగా చూసే దొరలు కావాల్నా బహుజన బిడ్డ ను అయినా జానయ్య కావాలనా ఆలోచించుకోవాలి. ఒక వెలమ దొర డొక్కు సైకిల్ నుండి సారా కొట్టు కమిషన్ ఏజెంట్ గా ఉండి పులి అనబడే దొర దగ్గర చేరి, ఆ దోరని ఈ చిన్న దొర ఆ దొరను ముంచి చివరికి నేగ్గలేక సూర్యాపేటకు వలస వచ్చి స్థానికులమైన నన్ను మమ్మల్ని విమర్శించడం సిగ్గుచేటని బెదిరించడం కబ్జాలు చేయడం భయపెట్టడం వినకపోతే తాటతీస్తానని తోలు తీస్తా అనడం తుంగతుర్తి చెందింది. వారిని అదే తుంగతుర్తికి సాగనంపాలని బీఎస్పీ వేడుకుంటుంది.



## తెలంగాణలో కాంగ్రెస్ తుఫాను రాబోతోంది

### - రేవంత్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ కాంగ్రెస్ కు ఈ ఎన్నికల మేనిఫెస్టోనే భగవద్గీత.. ఖురాన్.. బైబిల్ అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు గాంధీ భవన్ లో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల కార్యాక్రమంలో అయన మాట్లాడారు. సర్వ మతాలకు, తెలంగాణ ప్రజలకు ఈ మేనిఫెస్టో అంకితం చేస్తున్నాం. కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. పదేళ్లు అవకాశం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని దివాళా తీయించారు. నమ్ముకున్నవారికి ద్రోహం చేశారు. పదేళ్లలో ఒక అహంకారపూరిత పాలనను తెలంగాణ ప్రజలు చవిచూశారనిఅన్నారు. వెనక్కి తిరిగి చూసుకుంటే.. పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు ప్రజల పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ స్ఫూర్తి నింపారు. తెలంగాణలో కాంగ్రెస్ తుఫాను రాబోతోంది. మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజలు ముందుకొచ్చారు. కేసీఆర్ కు గుణపాఠం చెప్పేందుకు ముందుకొస్తున్నారు. కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వాలన్న ఆలోచనతో ప్రజలు ఉన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని అన్నారు.

# యాభై వేల మెజారిటీతో గెలుపు ఖాయం

- రోడ్ షో లో పాల్గొన్న దామోదర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం
- రోడ్ షోలో పాల్గొన్న వేలాది మంది కాంగ్రెస్ శ్రేణులు



**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర్ రెడ్డి సమక్షంలో 15వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ కాంగ్రెస్ లో చేరికలు. సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదం తో యాభై వేల మెజారిటీతో గెలుపు ఖాయమని సూర్యాపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఎస్ ఇ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పిఎస్ ఆర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం హాజరై మాట్లాడారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి మయంలో కూరుకు పోయిందని ఇసుక మాఫియా, లాండ్ మాఫియా, మద్యం మాఫియా ఎక్కువైందని విమర్శించారు.1200 మంది ఆత్మబలి దానాల వలన రాష్ట్రం ఏర్పడిందని కానీ నీళ్లు, నిధులు, నియామకాలు,అమలు చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ప్రకటించిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని బంగారు తెలంగాణ లో ప్రజల బ్రతుకుల్లో మార్పు అభివృద్ధి లేదని కానీ కెసిఆర్ కుటుంబం బాగు పడిందని ప్రజల బతుకుల్లో మార్పు రాలేదని ఆక్షేపించారు.అరవై ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని గుర్తుచేశారు.ఇల్లు కట్టుకోడానికి పేద వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ప్రతి ఇంటికి 200యూనిట్ల కరెంట్ ను ఉచితంగా ఇస్తామని ఐదు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయనున్నట్లు తెలిపారు. వృద్ధులకు పెన్షన్ ను నాలుగు వేల రూపాయలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు కౌలు రైతులకు పెట్టుబడి కింద 15వేల రూపాయలు ఇస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా గెలుపొందిన అనంతరం పట్టణం లో అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపడతాననిహామి ఇచ్చారు. పదేళ్లు సూర్యాపేట శాసనసభ్యులు గా మంత్రి గా ఉన్న జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం మని అన్నారు.రోడ్ల వెడల్పు కార్యక్రమంలో నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందజేస్తామని ప్రకటించారు.కబ్జా చేసిన భూములను కూడా అందజేస్తామని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12సీట్లలో కాంగ్రెస్ గెలుపొందడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.తనను ఆశీర్వాదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షించారు. 15వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ బిఆర్ఎస్ కు రాజీనామా చేసి దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, చకిలం రాజేశ్వరరావు, పెద్దిరెడ్డి రాజా, పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, శనగాని రాంబాబు గౌడ్, నేరేళ్ల మధు గౌడ్, టిజెఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మార్జున్, వైఎస్సార్ టీపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలి అని దీవించు తల్లి

**జయభేరి, సూర్యాపేట :**

నాగుల చవితి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న వట్టే రేణుక యాదవ్. సూర్యాపేట మామిళ్ల గడ్డ నాగులమ్మ గుడి లో నాగులచవితి సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని సూర్యాపేట గడ్డపై బహుజనులే రాజ్యమేలాలని బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వట్టే జానయ్య యాదవ్ ఎమ్మెల్యే గా గెలుపొంది ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించమని పూజలు నిర్వహిస్తున్న వారి సతీమణి వట్టే రేణుక యాదవ్ .




## పక్కా ప్లాన్ తోనే టీమిండియా గెలుపులు

**జయభేరి, ముంబై, నవంబర్ 17 :**

ఈ వరల్డ్ కప్పులో టీమిండియా పది విజయాలు వరుసగా ఎలా సాధించింది? న్యూజిలాండ్ లాంటి స్ట్రాంగ్ టీమ్ ను ఎలా రెండుసార్లు ఓడించింది? ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా లాంటి భారీ జట్లు కూడా భారత్ కు ఎందుకు తలవొంచాయి. ఆన్సర్ సింపుల్ పక్కా స్ట్రాటజీ. అందరికీ తెలిసిపోయిన స్ట్రాటజీనే కానీ దాన్ని ఇంప్లిమెంట్ చేయకుండా టీమిండియాను ఎవరూ ఆపలేకపోతున్నారు.మ్యాచ్ లో పిచ్ కండీషన్స్ బట్టి కుదిరితే ముందు బ్యాటింగ్ చేయాలి. బోర్డు మీద భారీ స్కోరు పెట్టాలి. అది ఎలా మొదటి 10 ఓవర్లలో రోహిత్ శర్మ హిట్టింగ్ చేస్తూనే ఉండాలి. సెల్ఫ్ లెస్ బ్యాటింగ్...నో రికార్డ్స్..నో మైల్ స్టోన్స్. హిట్ మ్యాన్ చెలరేగిపోతున్నాడు. 10 మ్యాచుల్లో 550 పరుగులు చేశాడు. 62 ఫోర్లు, 28 సిక్సర్లు బాదాడు. ఈ వరల్డ్ కప్ లో రోహిత్ శర్మ కొట్టినన్ని సిక్సర్స్ మరెవ్వరూ కొట్టలేదు. తన అగ్రెసివ్ స్టైల్ ను విరాట్ కొంచెం మార్చాడు. నింపాదిగా నిదానంగా ఇన్నింగ్స్ మొదలుపెడుతున్నాడు. మ్యాగ్జిమం స్ట్రైక్ రొటేట్ చేస్తూ..నాన్ స్ట్రైకింగ్ ఎండ్ లో సైలెంట్ గా ఉండటానికి ట్రై చేస్తున్నాడు. ఎందుకంటే కోహ్లీకి మ్యాచ్ ను డీప్ కి తీసుకెళ్లే బాధ్యత ఇచ్చినట్లున్నారు. అందుకే మ్యాచ్ ఎండింగ్ వరకూ కోహ్లీ నిలబడటానికి ట్రై చేస్తున్నాడు. ఇది కొంతమందికి కోహ్లీ స్టైల్ మార్చుకున్నాడు. డిఫెన్స్ ఆడుతున్నాడు అన్నట్లు కనపడినా అది పక్కా స్ట్రాటజీ.మైల్ స్టోన్స్ చూసుకుంటున్నాడనే మాట కంటే అది టీమ్ ప్లేయర్ గా తన బాధ్యతనే అర్థం చేసుకోవాలి. ఒకవేళ మిగిలిన బ్యాటర్లు కనుక ఔట్ అయ్యే పరిస్థితులు కనిపిస్తుంటే కోహ్లీ మిగిలిన బ్యాటర్లతో కలిసి గేర్ మార్చాలి. టీమ్ ను ఓ సేఫ్ స్కోర్ వరకూ తీసుకెళ్లాలి. బట్ మరీ అలా బ్యాటింగ్ పేక మేడలా కూలిపోయే పరిస్థితులు ఈ వరల్డ్ కప్పులో అంతలా ఎదురుకాలేదు. రోహిత్ ఆడకపోతే కోహ్లీ.. కోహ్లీ ఆడకపోతే రాహుల్, ఎవరూ లేదంటే అయ్యర్ ఇలా ప్రతీ ఒక్కరూ బ్యాటింగ్ లో అదరగొడుతున్నారు కాబట్టే టీమిండియా ఎదురు లేకుండా దూసుకెళ్తోంది.ఇక బౌలింగ్ విభాగం గురించి చెప్పక్కర్లేదు. స్పిన్ పిచ్ లు స్పిన్నర్లు అదరగొడతారు అని ప్రిపేర్ అయిపోయి వచ్చిన ప్రత్యర్థి టీమ్ లు షమికి సమధానం చెప్పుకోలేకపోతున్నాయి. బుమ్రా, సిరాజ్ అవసరమైన సందర్భాల్లో వికెట్లు తీస్తూ ఆదుకుంటున్నారు. స్పిన్ మీద ఏ మాత్రం టర్న్ లభించినా కుల్దీప్, జడేజా చూసుకుంటున్నారు. మ్యాచ్ లో ఎలాంటి పరిస్థితి ఉన్నా చివరికి విజయం టీమిండియా చేతుల్లోకి వచ్చేలా చేస్తున్నారు.ఆదివారం ప్రపంచకప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్లో భీకర ఫామ్లో ఉన్న టీమిండియా... అయిదుసార్లు ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో తలపడనుంది. 2003 ఫైనల్లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకునేందుకు టీమిండియా సిద్ధమవుతోంది. ఇరు దేశాలు ఎట్టి పరిస్థితుల్లోనూ కప్పును ఒడిసిపట్టాలని చాలా పట్టుదలగా ఉన్నాయి. దీంతో ఈ మ్యాచ్లో హోరాహోరీ తప్పదని తేలిపోయింది. మాములుగానే భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య మ్యాచ్ అంటే నరాలు తెగే ఉత్కంఠ ఉంటుంది. ఇరు దేశాల అభిమానులు ఆ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా ఉత్కంఠగా ఎదురుచూస్తుంటారు

## అభ్యర్థుల ఫోటోలు, గుర్తులకు అధిక ప్రాధాన్యత

- సెక్టార్ అధికారులు, నియోజక వర్గ మాస్టర్ ట్రైనర్స్ కి కమిషనింగ్ పై శిక్షణ
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్




**జయభేరి, సూర్యాపేట :**

వి.వి. ఫ్యాట్స్ లో అభ్యర్థులకు కేటాయించిన గుర్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులకు evm, వివిఫ్యాట్ లలో అభ్యర్థుల ఫోటోలు, కేటాయించిన గుర్తుల పొందుపరచడం విధి విధానాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక తోకలసి సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో నియమించిన సెక్టార్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్ కు అభ్యర్థుల ఫోటోలు, గుర్తులను పొందుపరచడం పై రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లతో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న మొత్తం పోలింగ్ కేంద్రాలలో 5 శాతం evm లలో వెయ్యి ఓట్ల చొప్పున తప్పక పరిశీలన చేయాలని సూచించారు.
ఫోటోలు, గుర్తుల లోడింగ్ ప్రక్రియ ఆర్.ఓ ల ఆధ్వర్యంలో జరగాలని దానికి సంబంధించి బెల్, ఈ.సి.ఐ.ఎల్ కంపెనీ ఇంజనీర్లు గుర్తుగులను ఆప్ లోడ్ చేయడం జరుగుతుందని తదుపరి evm లను సీలింగ్ చేసిన అనంతరం అందరి సమక్షంలో evm లపై సంతకాలు చేయడం జరుగుతుందని తెలిపారు. Evm కమిషినింగ్ పరిశీలించటానికి పార్టీ అభ్యర్థులు, ఏజెంట్లను ఆయా నియోజక వర్గాలలో అనుమతి కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సాంబిరెడ్డి, SLMTs రమేష్, వెంకటేశ్వర్లు, సెక్టార్ అధికారులు, ALMTS, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



క్రీస్తు ప్రభువు యొక్క కృప పేదలకు ఉండాలని ప్రార్థించిన శ్రీమతి వట్టే రేణుక జానయ్య యాదవ్. సూర్యా పేట లోయోల నగర్ పరిధిలోని వికలాంగులవయోవృద్ధుల స్నేహానిలయ ఆశ్రమం సందర్శించి వారి ఇబ్బందులను స్థితిగతులను తెలుసుకున్న బహుజన సమాజ్ పార్టీ సూర్యా పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సతీమణి వట్టే రేణుక యాదవ్.

## లంబాడీలను దారుణంగా మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

- టిఆర్ఎస్ వారికి ఓటేస్తే నీటిలో మునిగినట్టే
- 12 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా ఎస్టీ లను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ
- 46 జీవో ద్వారా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం
- గిరిజన బంద్ పేరిట మోసం
- దారి మళ్లిస్తున్న యసి, యస్టి సబ్ ప్లాన్ నిదలు
- ఎన్నికల్లో బిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పండి ఒట్టే జానయ్య యాదవ్
- రామకోటి తండా నుంచి 200 మంది బిఎస్పీలో చేరిక
- బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్



**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు లోని రామకోటి తండాలో బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ శుక్రవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 200 మంది కార్యకర్తలకు బిఎస్పి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని బిఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. తండాల లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్టీలకు ఎస్టీ బందు ఎందుకు ఇవ్వలేదో మంత్రి జగదీష్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. బహుజన రాజ్యం రావాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ధరావత్ శరత్ నాయకత్వంలో ధరావత్ బాలు, ధరావత్ సక్రు, ధరావత్ శ్రీను, జాటవత్ రమేష్, వెంకన్న, కృష్ణ, హోనా, లింగ, జాను, బాల, జటావత్ రమేష్ బానోత్ పకీర నాతోపాటు 200 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నేపర్తి రాజేష్, సంతోష్, పగిళ్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.





గడపగడపకు బీఎస్పీ కార్యక్రమంలో భాగంగా నేడు సూర్యాపేట పట్టణ పలు వ్యాపారస్తులను కలిసి సమాజ పార్టీ సూర్యాపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గెలుపు కోసం ఏనుగు గుర్తును పరిచయం కౌన్సిలర్లు వట్టే రేణుక జానయ్య యాదవ్ మరియు గందూరి పావని కృపాకర్ లు.



## కార్మికుల కడుపు కొడుతున్న కెసిఆర్

### మిల్లు కార్మికుల సమస్యను తెలుసుకున్న జానన్న



**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని సూర్యాపేట రూరల్ మండలం కాసరబాద్ గ్రామ సమీపంలోని ఐకెపి సెంటర్ లో ఉన్న రైతులు, కార్మికులతో పాటు రైస్ మిల్లు కార్మికులను బి ఎస్ పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారు శుక్రవారం కలిసి కాసేపు మాట్లాడారు. రైతులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతులు ఉన్నాయా..? లేవా..? అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తీసుకొచ్చిన తర్వాత ఎన్ని రోజులకు కాంటాలు వేస్తున్నారా, సకాలంలో ఎకౌంట్లో డబ్బులు జమవుతున్నాయా లాంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్ కార్మికులతో మాట్లాడుతూ కార్మిక వ్యవస్థలో 90 శాతం మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన వారమేనని, మనకు న్యాయం జరగాలంటే బహుజన రాజ్యం రావాలని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వట్టే జానన్న గెలుపు కోసం కృషి చేస్తామని కార్మికులతోపాటు రైతులు పేర్కొన్నారు.



## న్నికలు శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలి

**జయభేరి, సూర్యాపేట :**


శాసనసభ ఎన్నికలు సజావుగా శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని సూర్యాపేట రూరల్ ఎస్సై సాయిరాం పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సూర్యాపేట మండల పరిధిలోని కాసరబాద్ గ్రామంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ నెల 30వ తేదీన నిర్వహించే ఎన్నికల నిర్వహణకు ఓటర్లు ప్రజలు సహకరించాలని కోరారు. అదే విధంగా ఎన్నికల సందర్భంగా.. ఎవరైనా అల్లర్లకు పాల్పడిన పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయిరాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

# ప్రజలే తెచ్చుకున్నారు

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 17 :**

తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని మాజీ కేంద్ర మంత్రి చిదంబరం చేసిన వ్యాఖ్యలకు టీబీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుడు చిదంబరం తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని చెప్తున్నాడు.. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇయ్యలే.. కాంగ్రెస్ పార్టీని దంచి తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని తెచ్చుకున్నారు అంటూ ఆయన పేర్కొన్నారు. 1969లో 365 మంది అమాయక విద్యార్థులను కాల్చిచంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.. మలిదశ ఉద్యమంలోనూ 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు అని కిషన్ రెడ్డి వెల్లడించారు. 4 కోట్ల మంది సకల జనులు ఆందోళన చేసి, కాంగ్రెస్ మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించారు అని కిషన్ రెడ్డి వెల్లడించారు. నాడు సుష్మాస్వరాజ్ నేతృత్వంలో బీజేపీకి సంబంధించిన 160 మంది ఎంపీలు పార్లమెంటు లోపల బయట తెలంగాణ ప్రజల గుండెచప్పుడై.. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి రాష్ట్రాన్ని తెచ్చుకున్నారు అని ఆయన చెప్పారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ కర్కశంగా వ్యవహరించింది.. ఉద్యమం విషయంలోనూ నియంతృత్వంగా వ్యవహరించింది.. దీంతో అనేక మంది తెలంగాణ బిడ్డలు ప్రాణాలు తీసుకున్నారు.. అటువంటి కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు క్షమించరు అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.



# లస్కర్ లో కారు తెలంగాణలో కేసీఆర్ సర్కారు

## హ్యాట్రిక్ తథ్యం.. టి పద్మారావు గౌడ్

**జయభేరి, సికింద్రాబాద్, నవంబర్ 17**

లాలాపేట లో బీ ఆర్ ఎస్ తార్నాక డివిజన్ ఎన్నికల కార్యాలయాన్ని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తల నిరంతర శ్రమ తో తాము అద్భుత విజయాన్ని సాధించానున్నామని తెలిపారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు తమను సునాయాసంగా గెలిపిస్తాయని, మెజారిటీ పెంచుకోవాలని భావిస్తున్నామని అన్నారు. సితాఫలమండీ ప్రభుత్వ కుట్టి వెల్లోడి ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచి కొత్త భవనాల నిర్మాణానికి రూ. 11.75 కోట్ల నిధులతో పనులు ప్రారంభించమని, ఇప్పటికే సికింద్రాబాద్ నియోజకవర్గంలో రవీంద్రనగర్, చింతబావి, దుద్ బావి, ఇందిరానగర్, తార్నాక, అంబర్ నగర్ ప్రాంతాల్లో బస్తీ దవాఖానా లను నెలకొల్పామని అన్నారు. లాలాపేట, అడ్డగుట్ట ప్రాంతాల్లో రూ.41 కోట్ల ఖర్చుతో రెండు ఆసుపత్రులకు కొత్త భవనాలను నిర్మించే పనులు ప్రారంభించమని వివరించారు. లాలాపేట, అడ్డగుట్ట లో ఫంక్షన్ హాల్స్ పనులు చురుకుగా సాగుతున్నాయని, లాలాపేట లో స్విమ్మింగ్ పూల్ ను నిర్మించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14 బరిలో 70 ప్లస్ ఐదుగురు

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 17:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పర్వంలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఏడుపదుల వయసు దాటిన సీనియర్ రాజకీయ నాయకులు సైతం ఈ సారి ఎన్నికల బరిలో నిలిచారు. ఈ సారి ఎన్నికల్లో తమ వారసులను ఎన్నికల బరిలోకి దించాలని కొందరు సీనియర్ నేతలు భావించినా ఆయా పార్టీల అధిష్ఠాన వర్గాలు వారికే టికెట్టును ఖరారు చేయడంతో వారు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.దశాబ్దాలుగా ఎన్నెన్నో ఉన్నత పదవులు నిర్వహించిన సీనియర్ నేతలు ఈ సారి ప్రత్యర్థులతో తలపడుతుండటం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్ర వైద్యశాఖ మంత్రిగా పనిచేసిన వనమా వెంకటేశ్వరరావు వయసు 79 ఏళ్లు. తన రాజకీయ వారసుడైన వనమా రాఘవ మహిళను వేధించిన కేసులో జైలుకు వెళ్లడంతో ఇబ్బందులు వస్తాయని నాల్గవసారి వనమా వెంకటేశ్వరరావు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే ఈ ఐదేళ్లు పూర్తి అయితే ఆయన వయసు 84 ఏళ్లు కానుంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వనమా ప్రత్యర్థుల నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. మరో వైపు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న తుమ్మల నాగేశ్వరరావు పోటీలో నిలిచారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా సుదీర్ఘకాలం పాటు పనిచేసిన తుమ్మల రాష్ట్రమంత్రి పువ్వాడ అజయ్ తో తలపడుతున్నారు.మంత్రిగా, స్పీకరుగా పనిచేసిన పోచారం శ్రీనివాసరెడ్డి వయసు 74 ఏళ్లు. కురువృద్ధుడైన పోచారం తన వారసుడైన కుమారుడిని బరిలోకి దించాలని భావించారు. కాని అధినేత కేసీఆర్ అంగీకరించక పోవడంతో మరోసారి బాన్స్ వాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. ఆదిలాబాద్ జిల్లాపరిషత్ ఛైర్మన్ గా, ఎంపీగా, ఎమ్మెల్యేగా సుదీర్ఘకాలం పనిచేసిన అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వయసు 74 ఏళ్లు. తన కంటే తక్కువ వయసున్న ప్రత్యర్థులతో అల్లోల ఎన్నికల బరిలో నిలిచారు.నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, జాతీయ విపత్తుల సంస్థ సభ్యుడిగా సేవలందించిన మర్రి శశిధర్ రెడ్డి వయసు 74 ఏళ్లు. సీఎంగా పనిచేసిన తన తండ్రి మర్రి చెన్నారెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన శశిధర్ రెడ్డి ఈసారి బీజేపీ అభ్యర్థిగా సనత్ నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. అయిదు సార్లు విజయం సాధించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి వయసు 71 ఏళ్లు. ఈయన మరోసారి సూర్యాపేట నియోజకవర్గ బరిలోకి దిగారు.కాని సీనియర్ నేతలైన కుందూరి జానారెడ్డి, గీతారెడ్డి, నాగం జనార్ధన్ రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, పట్నం మహేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, డీకే అరుణ, మల్లు రవి తదితరులు ఎన్నికల సంగ్రామానికి దూరంగా ఉన్నారు. ఎన్నికల్లో పోటీకి వయసు ఆటంకం కాదని నిరూపిస్తూ పలువురు సీనియర్ నేతలు ఎన్నికల బరిలోకి దిగి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. కురువృద్ధుల పోరులో విజయం సాధిస్తారా లేదా అనేది ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- బిఎస్పి లో చేరిన మాజీ సర్పంచి సంకరమద్ది శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పూజర్ల రామారావు, మాజీ ఎంపీటీసీ సంకరమద్ది కవిత
- కాసరబాద్ గ్రామం నుంచి బిఎస్పి లో చేరిన మాజీ ప్రజా ప్రతినిధులు
- బీఎస్పీ లోకి క్యూ కడుతున్న నాయకులు
- జానన్న గెలుపు కోసం పెరుగుతున్న వలసలు
- వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో చేరిన నాయకులు



**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. వట్టే జానన్న గెలుపు తో పాటు మరింత మెజార్టీని పెంచేందుకు నాయకులు భారీగా చేరికలు మొదలు పెట్టారు. అందులో భాగంగా సూర్యాపేట రూరల్ మండలం కాసరబాద్ గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు సంకరమది శ్రీనివాసరెడ్డి, పూజర్ల రామారావు, సంకరమద్ది కవితలతో పాటు 50 కుటుంబాల ప్రముఖులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో బి ఎస్ పి పార్టీ కండువాను కప్పుకున్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియంత పాలన విముక్తి కలగాలంటే జనంలో తిరిగే నాయకుడు జానన్నను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వట్టే జానయ్య యాదవ్ నాయకత్వాన్ని బలపరిచి, ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో పోలగాని చిన్న గురువయ్య, రాచకొండ బిక్షం, మట్టపల్లి ఇస్తారి, మున్నా లింగయ్య, రాచకొండ చంద్రయ్య, చిర్ర వెంకన్న, కొల్లు రవి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగా నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు సోమగాని లింగస్వామి, సాయిని నాగేశ్వరరావు, ముక్కామల సుమన్, బుడిగ మల్లేష్, కుంభం వెంకన్న, వల్లాల సైదులు, బిక్షు నాయక్, శంకర్ నాయక్, ఉప్పల శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, పోలగాని గణేష్, పోలగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు ప్రజాస్వామ్యంలో కీలకమే




**జయభేరి, సూర్యాపేట :**

ప్రజల చేతిలో ఓటు వజ్రాయుధం అని, సరైన పద్ధతిలో ఉపయోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని అదనపు కలెక్టర్ సీహెచ్. ప్రియాంక అన్నారు. అవినీతి, అక్రమాలు లేని స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం యువత కృషి చేయాలి అని విజ్ఞప్తి చేశారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఓటరు చైతన్య సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా క్షేత్ర ప్రచార అధికారి జి. కోటేశ్వర్ రావు అధ్యక్షత వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. నిజాయితీగా ఓటు వేసేలా చైతన్యం నింపాలని యువతను కోరారు. ప్రతి



ఓటు ప్రజాస్వామ్యంలో కీలకమే అని అన్నారు. ఎన్నికల అక్రమాలను అడ్డుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం తెచ్చిన సీ విజిల్ మొబైల్ యాప్ నీ యువత ఉపయోగించాలని కోరారు. అనంతరం ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఓటరు కోసం అందుబాటులోకి తెచ్చిన వివిధ మొబైల్ యాప్ సేవలను వివరించారు. ఎన్నికల సంఘం ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ విద్యార్థులతో డౌన్లోడ్ చేయించారు. అందులో అన్నీ రకాల సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో ఎస్వీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశులు, తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీల, అధ్యాపకులు శర్మ, కవిత, అరుణ, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీ సీ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతుల అందచేశారు.

# సత్యవతి రాథోడ్ పై కేసు నమోదు

**జయభేరి, వరంగల్, నవంబర్ 17 :**

తెలంగాణ మంత్రి సత్యవతి రాథోడ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఓటర్లను ప్రలోభ పెడుతున్నారంటూ గూడూరు పోలీస్ స్టేషన్లో మంత్రిపై కేసు నమోదైంది. మహబూబాబాద్ నియోజకవర్గంలోని గూడూరు మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్ కు మద్దతుగా మంత్రి సత్యవతి రాథోడ్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు ఆమెకు హారతి ఇచ్చారు. ఎంతగానో సంతోషించిన ఆమె, అందుకుగానూ వారికి హారతి పళ్లెంలో రూ.4 వేలు వేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించడం, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు ఇచ్చారని ఎఫ్ఎస్టీ టీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంత్రి సత్యవతి రాథోడ్ పై గూడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. సాధారణ సమయంలో నేతలు ఏం చేసినా అంతగా పట్టించుకోరు.

గూడూరు మండలలోని కొంగర గిద్దె గ్రామంలో పార్టీ అభ్యర్థి శంకర్ నాయక్ తరఫున ప్రచారానికి వెళ్లిన ఆమె అనుకోని వివాదంలో చిక్కుకున్నారు. ప్రచారానికి వచ్చిన సందర్భంగా కొందరు మహిళలు మంత్రి సత్యవతి రాథోడ్ కారు వద్దకు వెళ్లి హారతి ఇచ్చి స్వాగతం పలికారు. దాంతో ఆమె సంతోషంతో కొంత నగదును హారతి పళ్లెంలో వేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మంత్రి సత్యవతి రాథోడ్ ప్రజలకు నగదు పంచారని ఎఫ్ఎస్టీ టీమ్ ఫిర్యాదు చేసింది. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభ పెట్టడంలో భాగంగా మహిళలకు నగదు ఇచ్చారని, ఆమెపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. ఎలక్షన్ కోడ్ నిబంధన 171E,171H ఐపీసీ r/w188 ioc సెక్షన్ల కింద మంత్రి సత్యవతిపై గూడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. వీడియో ఫుటేజీ ఆధారంగా పోలీసుల సహాయంతో ఎన్నికల అధికారులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

# మొక్కేవాడు కావాలా..? మొక్కించుకునే వాడు కావాలా..?

- ఇంకెంతకాలం బానిస బతుకులు..?
- మన రాజ్యాన్ని మనమే పరిపాలించుకుందాం....
- వలస వాదులను తరిమికొడదాం
- ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల తల్లి దండ్రుల కడుపుకోత పాపం ఊరికే పోదు
- శెట్టిగూడెం మాజీ ఎంపీటీసీ ఆడపు లక్ష్మయ్య బి.ఎస్.పి పార్టీలో చేరిక
- వివిధ గ్రామాల నుంచి 1200 మంది చేరిక
- బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

ప్రజల కాళ్లు మొక్కే ఎమ్మెల్యే కావాలా... ప్రజలతో కాళ్లు మొక్కించుకునే ఎమ్మెల్యే కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు (s) మండలం శెట్టి గూడెం, మంగలి తండా, బోట్యా తండా, పొట్టి సూర్య తండా, లుంబా తండా, గుండ్లకుంట తండా, అస్లా తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 1200 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బిఎస్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కోచింగ్ తీసుకుని విద్యార్థులు పరీక్షలకు ప్రిపేర్ అయితే పరీక్ష పేపర్ ను లీక్ చేసి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. దీంతో పలువురు విద్యార్థులు మనస్థాపనకు గురై ఆత్మహత్యలు చేసుకున్నారని,





వారి తల్లిదండ్రుల కడుపుకోత పాపం ఊరికే పోదని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంట్రాక్టర్ల పేరుతో ప్రజల సొమ్ము దోచుకొని మంత్రి జగదీష్ రెడ్డి అద్దాల మేడ కట్టుకున్నాడని అన్నారు. తుంగతుర్తి నుంచి వలస వచ్చిన నాయకులను ఓటు రూపంలో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మన బతుకులు మారాలంటే మనం మారి ఓటు రూపంలో బహుజన వాదాన్ని బతికించుకోవాలని కోరారు. ముందు తరాల వారి బతుకులు బాగుండాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. శెట్టి గూడెం నుంచి చిట్టనోజు ఉపేంద్ర చారి ఆధ్వర్యంలో ఆడపు సత్తయ్య, ఆడపు శ్రీను, పిట్టల నాగయ్య, దాసరి ఎలమంచి, చింత దుర్గయ్య, పిట్టల వీరయ్యలతో పాటు 500 మంది బిఎస్పి పార్టీలో చేరారు. అనంతరం మంగలి తండా నుంచి రమేష్, గాంధీ, ఉపేందర్, నాగు, మహేష్, నవీన్, దస్రు, శంకర్ ల తోపాటు 200 మంది పార్టీలో చేరారు. గుండ్లకుంట తండా నుంచి ధరావత్ జీవన్, ధరావత్ రవి, వాంకుడోత్ వీరన్న, సాలమ్మ లతోపాటు 200 మంది కార్యకర్తలు బీఎస్పీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, బొల్లి సైదులు, పాతర్లపాడు సర్పంచ్ కేశబోయిన మల్లయ్య, తుమ్మల పెన్ పహాడ్ ఎంపిటిసి ఉప్పుల మల్లయ్య, భారి అశోక్, పగిళ్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.


# సుదర్శన్ రెడ్డికి ఓటు వేస్తే ధర్మానికి ఓటు వేసినట్టే

**జయభేరి, శామిర్ పేట్, నవంబర్17:**

శామిర్ పేట్ మండంలో శామిర్ పేట్, అలియబాద్, లాల్ గడి మలక్ పేట్ గ్రామాల్లో శుక్రవారం బిజెపి పార్టీ మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ అణచివేత ధోరణికి అంతం పలకడం ఏకైక అజెండాగా తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. మన సమస్యలు తీర్చే వారిని ఎన్నుకోవాలో దోచుకునే వారిని ఎన్నుకోవడం మీరే నిర్ణయం తీసుకోండి. సుదర్శన్ రెడ్డికి ఓటు వేయడం అంటే ధర్మానికి ఓటు వేసినట్టే అని ఆయన అన్నారు మేడ్చల్ నియోజకవర్గం లో ఎన్నో భూములు కబ్జాలు చేసిన మంత్రి మల్లారెడ్డిని



మేడ్చల్ ప్రజలు తరిమికొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మేడ్చల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరవేదాం అని ప్రజలను కోరారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా విద్య వైద్యం ,అందిస్తామని అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మేడ్చల్ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కెసిఆర్ ని రాక్షస పాలన అని మల్లారెడ్డి స్థానికుడే కాదని ఆయన అన్నానికి బదులు భూమి తింటాడు, ఈ రాష్ట్రంలో అత్యధిక రైతుబంధు తీసుకుంటున్నా వ్యక్తి ఎవరు అంటే మల్లారెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, మండల అధ్యక్షుడు కైరా యాదగిరి,మూడు చింతలపల్లి అధ్యక్షుడు నంద్యాల శ్రీనివాస్,నాగరాజు చారి, ఆకుల నవీన్,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**జయభేరి, శామిర్ పేట్, నవంబర్17:**

సీఎం దత్తత మండలం అయిన మూడు చింతలపల్లి మండలం లక్ష్మపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి కి భారీ షాక్ ఇచ్చారు .శుక్రవారం గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాధం ఆధ్వర్యం లో గ్రామ ఉప సర్పంచ్ గౌటే నర్సింలు , గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు సింగం నరసింగ రావు , ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు మదమైన సత్యనారాయణ, గ్రామ సీనియర్ నాయకుడు మర్యాల వెంకటేష్, గ్రామ యువ నాయకుడు వేణు గోపాల్ మేడ్చల్ మాజీ ఎం ఎల్ ఏ మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పతనం మొదలైంది అని సీఎం కెసిఆర్ దత్తత తీసుకున్న లక్మపూర్ గ్రామానికి చేసిన అభివృద్ధి ఎం లేదని గ్రామ ప్రధాన సమస్య అయిన భూ రెవెన్యు సమస్యను ఇంతవరకు తీర్చ లేదని ఆయన మండిపడ్డారు .మంత్రి మల్లరెడ్డి ని ఇంటికి పంపడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షుడు కటికెల వైద్యనాథ్,మండల సీనియర్ నాయకుడు నేమురి విష్ణు గౌడ్ ,మండల కోశాధికారి విరేశం గుప్తా, నాయకులు తదితరులు పాల్గోన్నారు.



# బీఆర్ఎస్ ప్రచార జోరు

**జయభేరి, నవంబర్17:**

మేడ్చల్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లారెడ్డి కి మద్దతుగా శామిర్ పేట్ లోని సయ్యద్ జలాలుద్దీన్ ముల్తానీ బాబా దర్గాలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి కి నోచుకోని తెలంగాణ రాష్ట్రం గత 10 ఏళ్లుగా అన్ని రంగాల్లో అగ్రగ్రామీగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి ఓటర్లు మరోసారి బీఆర్ఎస్ కు పట్టం కడతారని వారు ధీమా వ్యక్తం చేశారు. విపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్ విజయాన్ని అడ్డుకోలేరని వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంగ నర్సింహారెడ్డి, మహ్మద్ అజ్మత్, నసీర్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు

# గడప గడపకు బీజేపీ ప్రచారం

**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణా రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదని మేడ్చల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని 13,14 వ వార్డులలో మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు బిజెపి కార్యక్రమానికి అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డులలో ప్రతి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చిన నిధులను బిఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించి కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు చేయలేదని ప్రజలకు వివరించారు. అనంతరం అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న మల్లారెడ్డి ఎన్ని నిధులు మున్సిపాలిటీ తెచ్చాడో చెప్పాలని డిమాండు చేశారు. అంగన్వాడి స్కూళ్లలో నిర్వహిస్తున్న మధ్యాన భోజన పథకం బిల్లులు ఆరు నెలలనుండి రాలేవని గుర్తుచేశారు. గత రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం



ఉచిత రేషన్ బియ్యం ఇస్తూ ఇంకో ఐదు సంవత్సరాలు ఉచితంగా కొనసాగిస్తుందని ప్రజలకు వివరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తోడుగా తెలంగాణలో కూడా బీజేపీని గెలిపిస్తే డబుల్ ఇంజన్ సర్కారుతో ఇంకా అభివృద్ధి చేస్కోవడం సులువు అవుతుందన్నారు. అందుకే ప్రజలు ఈసారి ఎన్నికల్లో బిజెపికి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్, మలిగే అశోక్, జిల్లా యువనాయకులు పిడుగుల నాగరాజు,బిజెవైఎం అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, మున్సిపల్ నాయకులు మహేష్, బట్టికడి విక్రమ్, సుంకు నవీన్, బండారి నరేష్, బండారి వెంకటేష్, బట్టికడి నవణిత, అభిలాశ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ని చూసి గెలిపించండి

**జయభేరి, శామిర్ పేట్, నవంబర్17:**

మంత్రి మల్లారెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు పెట్టుకొని కారు గుర్తుకు ఓటేయాలని తుంకుంట మునిసిపల్ పట్టణ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుంకుంట మున్సిపాలిటీ లోని 1వ వార్డులో నోముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ, విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుంకుంట మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..10 ఏళ్ల బీఆర్ ఎస్ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, ఈ సారి జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని మరో మారు భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపి నేతలకు ఓటు అడిగే హక్కు లేదని, ఇన్ని సంవత్సరాల్లో ప్రజలకు వారు చేసింది ఏమిటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ వాణి వీరారెడ్డి ,కౌన్సిలర్ కృష్ణారెడ్డి ,నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మైసమ్మగూడాలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని గ్రామ అధ్యక్షుడు మద్దుల మాధవ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మైసమ్మగూడాలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోని ఆరు గ్యారెంటిలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం మద్దుల మాధవ్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి అయిన చమకురా మల్లారెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు.తను కళాశాల ద్వారా ఎంతో మందికి విద్యను అందిస్తున్నా అని గొప్పలు చెప్పుకునే మల్లారెడ్డి ఎంత మంది విద్యార్థులకు ఉచితంగా సీట్లు కేటాయించారో చెప్పాలన్నారు. ఈ సారి మేడ్చల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అందుకే అందరి చూపు కాంగ్రెస్ వైపు ఉందన్నారు. ప్రతిఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు మద్దతుగా హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సుంకరి శంకర్, గ్రామ ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యుడు సుంకరి కృష్ణా, నాయకులు సిహెచ్.శంకర్, సత్య, సురేందర్, మల్లేష్, రమేష్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపు ఖాయం

## తాళ్ల జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో చేరికలు



**జయభేరి, శామిర్ పేట్, నవంబర్17:**

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు జోరందుకున్నాయి. శామిర్ పేట్ మండలం అలియాబాద్ గ్రామంలో పలువురు బీజేపీ నేతలు బీఆర్ఎస్ గూటికి చేరారు.తాజాగా బీఆర్ఎస్ నాయకులు తళ్ల జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి తనయుడు మహేందర్ రెడ్డి సమక్షంలో సుమారు 150 మంది బీజేపీ నాయకులు బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. అనంతరం మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందే కాంగ్రెస్, బీజేపీ నేతలకు ప్రజలు గుర్తుకు వస్తారని ఆరోపించారు.కల్లబొల్లి మాటలు చెప్పే ఆ పార్టీలను ప్రజలు నమ్మవద్దని హితవు పలికారు. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్, బీజేపీ నేతలు ఈ ప్రాంతానికి ఎం చేశారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మారుమూల ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. ఈ సారి ఎన్నికల్లో కూడా మరోసారి బీఆర్ ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని, హ్యాట్రిక్ విజయం సాధించి తెలంగాణ లో తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా బీజేపీ సీనియర్ నాయకులు గుమ్మడి రవి ముదిరాజ్, పల్లెపటి సాయిబాబు ముదిరాజ్, పెద్ద బాల శ్రీకాంత్ గౌడ్, బూత్ సభ్యులు పులి సాయి, సత్యనారాయణ, అనుమడ్ల ప్రవీణ్ లు బీఆర్ఎస్ లో చేరారు, ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీఆర్ ఎస్ గెలుపును ఆపలేరు

**జయభేరి, శామిర్ పేట్, నవంబర్17:**

ఎన్నికల ప్రచారం గ్రామాల్లో హోరెత్తుతుంది. బిఆర్ఎస్ పార్టీ నేతలు పోటాపోటీగా ప్రచారం లో దూసుకెళ్తున్నారు. శామిర్ పేట్ మండలం పొన్నాల గ్రామంలో బీఆర్ ఎస్ పార్టీ నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గడప గడప కి వెళ్లి బీఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కేసీఆర్ తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు అవుతున్నాయని నేతలు స్పష్టం చేశారు. ఈ సారి ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శామిర్ పేట్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బి.నర్సింహారెడ్డి(BNR), ఎంపిపి ఎల్లు బాయి,సర్పంచ్ సరసం మోహన్ రెడ్డి, సతీశ్ రెడ్డి, దాసరి నర్సింలు, నందు, దాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్ తోనే సాధ్యం

**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీలోని పలు వార్డులలో ఆమె మేడ్చల్ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి చమకురా మల్లారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడ లేని సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. మళ్ళీ అధికారంలోకి వస్తే మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులకు రైతుబీమాతో పాటు ఆరోగ్యబీమా పథకాలు,రైతుబంధును రూ, 12 వేలకు పెంచడం జరుగుతుందన్నారు. గ్యాస్ సిలిండర్ కేవలం రూ, 400లకే ఇవ్వడం జరుగుతుందన్నారు.అనేక సంక్షేమ పథకాల కోసం కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో మంత్రి మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అమరం హేమంత్ రెడ్డి,దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, భేరి బాలరాజు,రజిత వెంకటేష్, శ్రీలత శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ప్రమోద్ వర్మ, దొడ్ల మధు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మద్దతుగా ఎన్.ఎస్.యూ.ఐ

**జయభేరి, మేడ్చల్ :**

మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల పై సెక్యూరిటీ సిబ్బంది దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పార్కింగ్ విషయంలో విద్యార్థులను సెక్యూరిటి సిబ్బంది విచక్షణ రహితంగా తొట్టడంతో ఓ విద్యార్థికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎన్.ఎస్.యూ.ఐ విద్యార్థి సంఘం నాయకులు శుక్రవారం విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ రాఘవరెడ్డి మాట్లాడుతూ.. మల్లారెడ్డి కళాశాలలో ఉన్నది సెక్యూరిటిల లేక కిరాయి గుండాల అని ప్రశ్నించారు. చదువుకోడానికి వచ్చిన విద్యార్థులను కొట్టే అధికారం సెక్యూరిటికి ఎవరిచ్చారని దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# విద్యార్థి దశలోనే నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**జయభేరి, మేడ్చల్ :**

విద్యార్థి దశలోనే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని లీడ్ ఇండియా ప్రతినిధి మధుమూర్తి సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో క్వాలిజియల్ గ్రేస్ హప్పర్ సెంటర్ ఎక్సలెన్ ను ప్రిన్సిపాల్ మాధవీలత ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో లోతుగా అధ్యయనం చేయాలని, అందుకు సంబంధించిన అన్ని నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు. సీవోఈ హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మాట్లాడుతూ



ఈ కేంద్రం విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. నూతన ఆవిష్కరణలు, పరిశ్రమలకు అవసరమైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి అవసరమైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ప్రిన్సిపాల్ మాధవీలత మాట్లాడుతూ సీఎంవో నిర్దిష్ట రంగంలో పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, నూతన ఆవిష్కరణలకు అవసరమైన పరిజ్ఞానాన్ని నిపుణులు అందజేస్తారని, విద్యార్థినులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీవోఈ ప్రతినిధులు ధిలేశ్వర్, హెచ్ఐవోడీలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.





# అసలు నేను రావాలా? వొద్దా?

అమితాబ్‌కు అభిమానుల నుంచి తీపి హెచ్చరికలు జారీ అయ్యాయి. దానికి కారణం ఏంటనుకుంటున్నారా? మన ఇండియా టీమ్ వరల్డ్‌కప్‌లో అప్రతిహత విజయాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. బుధవారం జరిగిన సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ని మట్టి కరిపించి ఫైనల్‌కు చేరింది భారత్ జట్టు. ఈ నెల 19న ఆస్ట్రేలియాతో ఫైనల్‌లో తలపడనుంది మన భారత్. ఈ మ్యాచ్ గురించి అమితాబ్ ప్రస్తావిస్తూ.. 'నేను మ్యాచ్ చూడకపోతే ఇండియా కచ్చితంగా గెలుస్తుంది..' అంటూ తన ఎక్స్(ట్విటర్)లో పోస్ట్ చేశారు. అంతే ఆయనకు స్వీట్ వార్నింగ్‌లు మొదలయ్యాయి. ఒక నెటిజన్ 'మీరు ఫైనల్ మ్యాచ్‌కు రావొద్దు..' అని పోస్ట్ పెట్టాడు. మరొకతను 'మీరు ఇంట్లో టీవీలో కూడా మ్యాచ్ చూడొద్దు' అంటూ అభ్యర్థించాడు. ఇంకో అభిమాని 'అసలు ఆ రోజు మీరు ఇంట్లోనుంచి బయటకు రాకుండా ఉండేందుకు, మీ ఇంటి గేట్‌కి తాళం వేయటానికి మేం సన్నాహాలు చేస్తున్నాం' అంటూ పోస్ట్ పెట్టాడు. ఇవన్నీ చూశాక 'అసలు నేను మ్యాచ్‌కి రావాలా? వొద్దా? అని నిజంగానే ఆలోచిస్తున్నా' అంటూ సరదాగా మరో పోస్ట్ పెట్టారు బిగ్‌బీ. దేశం విషయానికొచ్చేసరికి అంతపెద్ద సూపర్‌స్టార్‌కి కూడా సొంత అభిమానుల నుంచే వార్నింగులు తప్పలేదు.



# అలాంటి సీన్ చేయలేదు!

'తమిళంలో నేను పోలీస్ క్యారెక్టర్స్ చాలా చేశాను. కానీ తెలుగులో మాత్రం ఇదే మొదటిసారి. నా దృష్టిలో కథే హీరో. ఈ సినిమాలో పాత్రపరంగా చాలా కొత్తగా కనిపించే ప్రయత్నం చేశా' అని చెప్పింది వరలక్ష్మి శరత్‌కుమార్. ఆమె ఓ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ జంటగా నటించిన ఈ చిత్రానికి తేజ మార్ని దర్శకుడు. ఈ నెల 24న విడుదలకానుంది. ఈ సందర్భంగా వరలక్ష్మి శరత్‌కుమార్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నేను, శ్రీకాంత్ పోలీస్ ఆఫీసర్స్ పాత్రల్లో కనిపిస్తాం. ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది? రాజకీయ ఒత్తిళ్లు ఎలా ఉంటాయి? అనే అంశాలు ఆసక్తికరంగా ఉంటాయి. మలయాళ 'నాయట్టు'కి రీమేక్ అయినా తెలుగులో చాలా మార్పులు చేశారు. ఈ సినిమాలో స్మోకింగ్ చేయడం కాస్త ఇబ్బందిగా అనిపించింది. ఇప్పటివరకు ఏ సినిమాలో అలాంటి సీన్స్ చేయలేదు. పాత్రపరంగా కంపల్సరీ కాబట్టి చేయాల్సి వచ్చింది. లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో పాటు క్యారెక్టర్ నచ్చితే ఏ జోనర్ కథలోనైనా నటించడానికి సిద్ధంగా ఉన్నా' అన్నారు.

# ఆ పాత్రకు ఎలాంటి ముగింపునిచ్చాడో..

'కల్కి' సినిమాలో ప్రభాస్ హీరో.. కమల్‌హాసన్ విలన్. సినిమాల్లో హీరో చేతిలో విలన్ దెబ్బలు తినడం సర్వసాధారణం. మరి కమల్‌ని ప్రభాస్ కొడతాడా? నిజంగా తెరపై అది జరిగితే సగటు ప్రేక్షకుడు ఆ సన్నివేశాన్ని తీసుకోగలుగుతాడా? పైగా కమల్‌హాసన్ దేశవ్యాప్తంగా అభిమానులున్న సూపర్‌స్టార్. కొన్నేళ్ల విరామానంతరం ఆయన 'విక్రమ్'తో హిట్ కొడితే అది నాలుగు వందల కోట్లు వసూలు చేసింది. అది కమల్ కెపాసిటీ. నేటికీ హీరోగా ఆయన ఇమేజ్ ఇసుమంత కూడా తగ్గలేదు. ఆ మాటకొస్తే ప్రభాస్ కూడా కమల్‌హాసన్ అభిమానే. ఆ విషయాన్ని పలు సందర్భాల్లో చెప్పాడు కూడా. అలాంటప్పుడు ఈ కథలో విలన్‌ని హీరో ఎలా ఎదుర్కొంటాడు? దర్శకుడు నాగ్‌అశ్విన్ వీరిద్దరి మధ్య సన్నివేశాలు ఎలా డిజైన్ చేశాడు? ఇది దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులను వెంటాడుతున్న ప్రశ్న. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియనప్పటికీ, కమల్ పాత్ర చిత్రణ ఎలా ఉంటుందనే విషయం మాత్రం చూచాయగా తెలుస్తున్నది. ఇందులో కమల్‌ది అత్యంత శక్తిమంతుడైన క్రూరుడి పాత్ర అని తెలుస్తున్నది. మరి ఈ పాత్రకు దర్శకుడు నాగ్‌అశ్విన్ ఎలాంటి ముగింపునిస్తాడో అనేది తెరపైనే చూడాలి. ఏదిఏమైనా 'కల్కి' సినిమా మాత్రం అంచనాలకు అందే సినిమా కాదని ఫిలిం వర్గాల సమాచారం.





# ట్రైలర్ తో రీ-సౌండ్ క్రియేట్ చేస్తోన్న `సౌండ్ పార్టీ`

ఇటీవల కాలంలో ట్రైలర్, సాంగ్స్ సినిమా సక్సెస్ ని ముందే చెప్పే స్తున్నాయి. అలాంటి హిట్ సాంగ్స్ తో ఇప్పటికే టాలీవుడ్ లో మంచి బజ్ క్రియేట్ చేసిన `సౌండ్ పార్టీ` చిత్రం ట్రైలర్ గురువారం విడుదలైంది. రెండున్నర నిమిషాల నిడివిగల ఈ ట్రైలర్ మొదటి నుండి ఎండింగ్ వరకు అదిరిపోయే పంచు డైలాగ్స్ తో ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా హీరో వీజే సన్ని, శివన్నారాయణ కు మధ్య వచ్చే డైలాగ్స్ క్రేజీ గా ఉంటూ యూత్ ని ఎట్రాక్ట్ చేస్తున్నాయి. అందుకు మచ్చుతునకే ``ప్రస్తుతం యూత్ అంతా జియో , ఓయో మీదే నడుస్తోంది అంటూ శివన్నారాయణ చెప్పిన డైలాగ్. వీరితో పాటు ఇందులో సప్తగిరి, థర్టీ ఇయర్స్ పృధ్వీ ఇంకా ప్రస్తుతం టాలీవుడ్ లో మంచి కమెడియన్స్ పేరు తెచ్చుకున్న వాళ్లంతా ఈ చిత్రంలో కనిపిస్తున్నారు. మోహిత్ రెహమానికి మ్యూజిక్ , శ్రీనివాస రెడ్డి సినిమాటోగ్రఫీ బాగా కుదిరినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ప్రస్తుతం ఫ్యామిలీ అండ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు ..ఇవ్వన్నీ దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సింగిల్ లైన్ పంచ్ డైలాగ్స్ తో, మంచి కాస్టింగ్స్ తో అన్ని వర్గాల ప్రేక్షకులను టార్గెట్ చేస్తూ సౌండ్ పార్టీ చిత్రాన్ని ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తీర్చి దిద్దినట్లు ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందిన `సౌండ్ పార్టీ` చిత్రంలో వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. జయ శంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు. ఇప్పటికే సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు రేకెత్తించిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది.



# వచ్చే ఏడాది మూడు సినిమాలు

గత ఏడాది డిసెంబర్‌లో శర్వానంద్ నటించిన 'ఒకే ఒక జీవితం' సినిమా విడుదలైంది. ఆ తర్వాత ఇప్పటివరకూ శర్వా సినిమాలేదు. కథల ఎంపిక విషయంలో జాగ్రత్తలు తీసుకోవడమే ఈ విరామానికి కారణమని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో నటిస్తున్నాడు శర్వా. ఈ సినిమా తర్వాత బ్లాక్‌బాస్టర్ 'సామజవరగమనా' దర్శకుడు రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు. ఆ తర్వాత 'లూజర్' వెబ్‌సిరీస్ డైరెక్ట్ చేసిన అభిలాష్‌రెడ్డి కంకర దర్శకత్వంలో సినిమా ఉంటుంది. వచ్చే ఏడాది శర్వా నటించిన మూడు సినిమాలు విడుదల అవుతాయని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.


Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com